నమస్తే తెలంగాణ

రంగారెడ్డి

వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 16°

సోమవారం 1, జనవరి 2018 ntnews.com ntrangareddy.com పేజీలు : 16



నయా జోష్

అర్ధరాత్రి 12గంటలకు కాలగర్భంలో మరో ఏడాది కరిగిపోయింది. కొత్త ఏడాది తలుపు తట్టింది. కొందరికి చేదు.. మరి కొందరికి తీపి జ్ఞాపకాలను మిగిలిస్తూ 2017 వెళ్లిపోయింది. మీ కలలను నిజం చేస్తానంటూ కోటి ఆశలను మోసుకొని 2018 అడుగుపెట్టింది. కాగా, నూతన సంవత్సరానికి జిల్లా ప్రజలు నయా జోష్‌తో స్వాగతం పలికారు. యువత ఘనంగా సంబురాలు జరుపుకున్నారు.



మాట్లాడుతున్న మంత్రి లక్ష్మారెడ్డి, వేదికపై ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్య

రూ.40 వేల కోట్లతో సంక్షేమ పథకాలు

- నేటి నుంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి

16

ముగిసిన ధ్యాన మహోత్సవాలు

కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని మహేశ్వర మహా పిరమిడ్‌లో 14రోజులుగా నిర్వహించిన ధ్యాన మహాచక్రాలు-8 మహోత్సవాలు ఆదివారం ముగిశాయి. చివరి రోజు నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీలు మందా జగన్నాథం, మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొని ధ్యానం చేశారు. శనివారం అర్ధరాత్రి వరకు కొనసాగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కళాకారులు నృత్యాలతో అలరించారు.

16



కస్తూర్బాల్లో కొత్త మెనూ



షాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థినులు (ఫైల్)

- నేటి నుంచి మెరుగైన పౌష్టికాహారం
- జిల్లాలో 3,760 మంది పేద విద్యార్థినులకు ప్రయోజనం
- రక్తహీనత, శారీరక, మానసిక ఎదుగుదల సమస్యలకు చెక్
- మోడల్ స్కూల్స్, రెసిడెన్సియల్ పాఠశాలల్లోనూ అమలు
- ఏర్పాట్లు చేసిన జిల్లా విద్యాశాఖ యంత్రాంగం

16

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త సంవత్సరం కానుక అందిస్తున్నది. ఆరు నుంచి పది తరగతుల వరకు ఇక్కడ చదువుకునే పేద విద్యార్థినుల శారీరక, మానసిక ఎదుగుదల, రక్తహీనత సమస్యలను అధిగమించేందుకు మెరుగైన పౌష్టికాహారాన్ని అందించనున్నది. జనవరి 1 నుంచి కొత్త మెనూ అమలు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జి.కిషన్ ఉత్తర్వులు జారీ చేయగా, ఆ మేరకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఇక నుంచి నెలకు ఐదు రోజులు మాంసాహారం అందించనున్నది. జిల్లాలోని మరో 6 మోడల్ స్కూల్స్, రెండు రెసిడెన్సియల్ పాఠశాలల హాస్టళ్లలోనూ కొత్త మెనూ అమల్లోకి రానున్నది.

– రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

షాద్‌నగర్‌టౌన్: మదాసి కుర్వలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని కోరుతూ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో మాదాసి కుర్వలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం 26వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మాదాసి కుర్వ సంఘం నాయకులు మాట్లాడుతూ మాదాసి కుర్వలు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకుని రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. జాతీయ ఎస్సీ కమిషన్ ప్రకారం వెంటనే పత్రాలను జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో మాదాసి కుర్వ సంఘం నాయకులు వెంకటేష్, సంతోష్, నవీన్, మహేందర్, శ్రీశైలం, నర్సింహ, బాలరాజు, నవనీత ఉన్నారు.

పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

★ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ: పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్‌లోని వాసవి కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో మున్సిపాలిటీ శాఖ, షాద్‌నగర్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పారిశుధ్య కార్మికుల ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. మున్సిపాలిటీ సేవల్లో పారిశుధ్య కార్మికుల పాత్ర వెల కట్టలేనిదని, నిత్యం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులదే ప్రధాన పాత్ర అని కొనియాడారు. పట్టణవాసుల ఆరోగ్య రక్షణ కోసం విధులు నిర్వహించే పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యాలపై శ్రద్ధ చూపాలని సూచించారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడమే కాకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని చెప్పారు. కార్మికుల ఆరోగ్య రక్షణలో భాగంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం సంతోషకరమన్నారు. వైద్య సేవలను అందించిన డాక్టర్లను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, కౌన్సిలర్లు కె.చెన్నయ్య, యుగేందర్, పి.చెన్నయ్య, ప్రతాప్‌రెడ్డి, సుధాకర్, మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర, అధికారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


యాదయ్యకు చెక్కును అందజేస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

కొత్తూరు: నందిగామ మండలం చంద్రాయన్‌గూడ గ్రామానికి చెందిన లబ్ధిదారుడు డి.యాదయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఆదివారం నందిగామలో ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి, ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అందజేశారు. యాదయ్య రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురికావటంతో కుటుంబ సభ్యులు వైద్య చికిత్సల నిమిత్తం సీఎం సహాయక నిధికి దరఖాస్తు చేసుకోవడంతో రూ.14వేలు మంజూరుకాగా యాదయ్యకు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకుడు శంకర్, నర్సప్పగూడ, నందిగామ సర్పంచ్‌లు కృష్ణ, కొమ్ము కృష్ణ, సిద్దాపూరు, నందిగామ, మేకగూడ ఎంపీటీసీలు బాలయ్య, సిరివేణి, సురేష్, టీఆర్‌ఎస్ నందిగామ మండలాధ్యక్షుడు పద్మారెడ్డి, నందిగామ ఉపసర్పంచ్ గణేష్, చేగూరు పీఏసీఎస్ చైర్మన్ విఠల్ ముదిరాజ్, టీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి జంగయ్య పాల్గొన్నారు.

కరాటే విద్యార్థుల నూతన సంవత్సర విన్యాసం


కరాటే విద్యార్థుల 2018 విన్యాసం

కొందుర్గు: కొందుర్గులో ఆదివారం న్యూ మాంగ్స్ కుంగ్‌ఫూ కరాటే విద్యార్థులు 2018 సంవత్సర ఆకారంలో విన్యాసాలు చేశారు. మండల కేంద్రంలోని న్యూ గీతాంజలి పాఠశాలలో 50 మంది కుంగ్‌ఫూ కరాటే విద్యార్థులతో 2018 ఆకారంగా ఏర్పాటు చేసినట్లు మాస్టర్ రమేష్ తెలిపారు. నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని.. మరింత ఉన్నత స్థాయికి ఎదుగాలని న్యూ మాంగ్స్ కుంగ్‌ఫూ జిల్లా అధ్యక్షుడు రాజేష్‌పటేల్ సూచించారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌ను పరామర్శించిన మంత్రి లక్ష్మారెడ్డి, ఎంపీ జితేందర్‌రెడ్డి


పార్వతమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి, ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, నాయకులు

కొత్తూరు: షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జిల్లెల వెంకట్‌రెడ్డి తల్లి పార్వతమ్మ పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందింది. ఈ సందర్భంగా నందిగామలోని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి నివాసంలో నిర్వహించిన దశదిన కార్యక్రమానికి ఆరోగ్యశాఖమంత్రి లక్ష్మారెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ జితేందర్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ మంత్రి శంకర్‌రావు పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి వెంకట్‌రెడ్డిని పరామర్శించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకుడు వీర్లపల్లి శంకర్, నర్సప్పగూడ, నందిగామ సర్పంచ్‌లు కావలి కృష్ణ, కొమ్ము కృష్ణ, సిద్దాపూరు, నందిగామ, మేకగూడ ఎంపీటీసీలు వడ్డె బాలయ్య, సిరివేణి సురేష్, టీఆర్‌ఎస్ నందిగామ మండలాధ్యక్షుడు నోముల పద్మారెడ్డి, నందిగామ ఉపసర్పంచ్ ఈట గణేష్, చేగూరు పీఏసీఎస్ చైర్మన్ విఠల్ ముదిరాజ్, టీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి ఉమ్మెంతల జంగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజూనాయక్, నాయకులు మల్లేష్, పాల్మాకుల పెంటయ్య పాల్గొన్నారు.

'ప్రభుత్వంపై ఆరోపణలు తగదు'


సమావేశంలో మాట్లాడుతున్న రాజేష్‌పటేల్

కొందుర్గు: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని ఆ పార్టీ కొందుర్గు మండల అధ్యక్షుడు రాజేష్‌పటేల్ అన్నారు. ఆదివారం కొందుర్గులో విలేకరులతో మాట్లాడుతూ షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. పేద విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో నూతన పథకాలను ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు.

'వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి'


సమావేశంలో మాట్లాడుతున్న వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు మైసయ్య


కేశంపేట: వికలాంగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు మైసయ్య కోరారు. కేశంపేట మండలం నిర్దవెళ్లిలో ఆదివారం గ్రామ వికలాంగుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం అంత్యోదయ కార్డులు, వికలాంగులకు వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలను అందజేయాలని కోరారు. వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు యాదయ్య, యాదమ్మ, రాజు పాల్గొన్నారు.

'రికార్డులు సరిచూసుకోవాలి'


గాలిగూడలో భూ రికార్డులు సరిచూసుకుంటున్న రైతులు

కొందుర్గు: కొన్ని రోజుల నుంచి రెవెన్యూ అధికారులు చేసిన భూ రికార్డులను రైతులు సరిచూసుకోవాలని వీఆర్వో కుమార్ అన్నారు. ఆదివారం జిల్లేడ్‌చౌదరిగూడ మండలం గాలిగూడ గ్రామంలో భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు తమ వద్ద గల పాసుపుస్తకాల్లో ఉన్న భూమి వివరాలు, అధికారుల వద్ద ఉన్న రికార్డుల్లో గల భూమి వివరాలతో సరిచూసుకోవాలన్నారు. రికార్డుల్లో ఏమైన తేడాలుంటే గ్రామసభలో రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. గ్రామసభలు ముగిసిన తరువాత ఎలాంటి మార్పులు చేర్పులు చేయడానికి వీలుండదని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రాజు, వెంకటయ్య, జంగయ్య, నర్సింహులు ఉన్నారు.

శిథిలావస్థకు చేరిన ఓవర్ హెడ్ నీటి ట్యాంకు


నిరుపయోగంగా నీటి ట్యాంకు

కొత్తూరు: కొత్తూరు మండలపరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులోగల హజ్రత్ జహంగీర్‌పీర్ దర్గాలో కొన్నేండ్ల క్రితం దర్గాలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు నిర్మించిన ఓవర్‌హెడ్ నీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. రోజూ దర్గాను దర్శించుకునేందుకు వేల సంఖ్యలో భక్తులు బాబాలను దర్శనం చేసుకుంటారు. ముఖ్యంగా ఆది, శుక్రవారాల్లో భక్తుల రద్దీ అత్యధికంగా ఉంటుంది. నీటి ట్యాంకు శిథిలావస్థకు చేరుకోవటంతో నిరుపయోగంగా ఉంది. ఈ ట్యాంకు ఏ సమయంలో కూలి ప్రమాదం చోటుచేసుకుంటుందోనని భక్తులు, స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. త్వరితగతిన సంబంధిత అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన ఓవర్‌హెడ్ నీటి ట్యాంకును కూల్చివేయాలని కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థినులు


పల్గుట అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థినులు

చేవెళ్ల, నమస్తే తెలంగాణ: శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం మోజర్ల వనపర్తి జిల్లాకు చెందిన ఏడుగురు బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పల్గుట గ్రామంలో 3నెలలపాటు ప్రాజెక్టు నిమిత్తం ఆదివారం గ్రామంలోని గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి గ్రామ సమాచారం తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో విద్యార్థినులు స్వాతి, మౌనిక, రవళి, చిట్టి, అశ్విని, ఐశ్వర్య, పూజిత ఉన్నారు.

మత్స్యకారులకు ప్రభుత్వ తోడ్పాటుపై హర్షం


నిర్దవెళ్లి పెద్దచెరువులో పట్టిన చేపలను చూపిస్తున్న మత్స్యకారులు

కేశంపేట: ప్రభుత్వం మత్స్యకారులకు అందిస్తున్న తోడ్పాటుకు కేశంపేట మండలం నిర్దవెళ్లి గ్రామ మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ వర్షాకాలంలో పంపిణీ చేసిన చేపపిల్లలను పెద్దచెరువులో వదిలిన మత్స్యకారులు పెరిగిన చేపలను ఆదివారం పట్టి విక్రయించారు. ప్రభుత్వ తోడ్పాటుతో మత్స్యకారులకు ఉపాధి లభించిందన్నారు. రానున్న రోజుల్లో చేపలను పట్టి విక్రయిస్తామని మత్స్యకారులు తెలిపారు.



షాద్‌నగర్‌టౌన్ : షాద్‌నగర్ పట్టణంలోని భాగ్యనగర్‌కాలనీ కృష్ణవేణి పాఠశాలలో ఆదివారం న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన న్యూ ఇయర్ కేక్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా కట్ చేసి విద్యార్థులకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

నేడు చిలుకూరు బాలాజీకి పోటెత్తనున్న భక్తులు

★ 263 మంది పోలీసులతో భారీ బందోబస్తు



ఆలయం వద్ద ఏర్పాట్లు చేస్తున్న ఆలయ పూజారులు, సిబ్బంది

మొయినాబాద్ : చిలుకూరు బాలాజీ ఆలయానికి నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం భక్తులు పోటెత్తనున్నారు. ఆలయాన్ని తెల్లవారుజామున 4 గంటలకే తెరువనున్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ గర్భగుడి బయట క్యూలు కట్టడానికి బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సైబరాబాద్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. జాయింట్ సీపీ షనావాజ్‌కాశీం, శంషాబాద్ డీసీపీ పద్మజారెడ్డి పర్యవేక్షణలో ఇద్దరు ఏసీపీలు, 4గురు సీఐలు, 14 మంది ఎస్‌ఐలు, 27 మంది ఏఎస్‌ఐలు, 154 మంది కానిస్టేబుళ్లు, 22 మంది మహిళా కానిస్టేబుళ్లు, 41 మంది హోంగార్డులతో బందోబస్తు నిర్వహించనున్నట్లు మొయినాబాద్ సీఐ సునీత తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలను పార్కింగ్ చేయడానికి మూడు చోట్ల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు. ఆలయ గర్భగుడి ఆవరణలోకి వెళ్లే దారిలో లైవ్ డిటెక్టర్ ఏర్పాటు చేశారని, భక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతనే ఆలయంలోకి పంపుతారని చెప్పారు. ఆలయ గర్భగుడి చుట్టూ ప్రదక్షిణలు నిలిపివేయనున్నారు. ఆదివారం శంషాబాద్ జోన్ డీసీపీ పద్మజారెడ్డితోపాటు రాజేంద్రనగర్ ఏసీపీ అశోక్ ఆలయం వద్ద, పరిసర ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సంఘీ టెంపుల్‌కు, సాయి బృందావనానికి ప్రత్యేక బస్సులు

హయత్‌నగర్: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని హయత్‌నగర్ డిపో-1 నుంచి సోమవారం ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డీఎం కె.శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్ నుంచి 20 నిమిషాలకోసారి సంఘీ టెంపుల్‌కు, దేశ్‌ముఖ్ సాయి బృందావనం టెంపుల్‌కు ట్రిప్పు ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక వికాసం

★ భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్ రాష్ట్ర అధ్యక్షురాలు సుధారాణి



అన్మాస్‌పల్లిలో భజనలు చేస్తున్న భక్తులు

కడ్తాల్: ఆధ్యాత్మిక చింతనతో సమాజ సంక్షేమంతో పాటు, మానసిక వికాసం కలుగుతుందని భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్ రాష్ట్ర అధ్యక్షురాలు సుధారాణి అన్నారు. మండల పరిధిలోని అన్మాస్‌పల్లి వేంకటేశ్వర ఆలయంలో 'అఖండ సర్వదేవత నామ భజన సంకీర్తన యజ్ఞ సప్తాహం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ భగవంతున్ని స్మరించే విధానంలో పూర్వీకుల నుంచి నేటి వరకు భజనలు చేయడం మన సంప్రదాయంగా మారిందని తెలిపారు. హిందూ ధర్మంలోని అతి ప్రాచీనమైన, అత్యంత అవశ్యకమైనది ఆధ్యాత్మిక భజన, సంకీర్తన అని ఆమె చెప్పారు. భక్తి భజన కార్యక్రమం జనవరి 5 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఆదివారం మేడ్చల్, కడ్తాల్ పట్టణాల నుంచి వచ్చిన భక్తులు కీర్తనలు అలపించారు. కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ వ్యవస్థాపకురాలు లీల, భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్ వ్యవసాపక కార్యదర్శి శివప్రసాద్, పారిశ్రామికవేత్తలు లక్ష్మారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నాయకులు ఉన్నారు.

ఓవరాల్ చాంపియన్‌గా ప్రకాశ్‌సింగ్

మణికొండ, నమస్తే తెలంగాణ : ఉస్తాద్ దానయ్య మెమోరియల్ రెజ్లింగ్ చాంపియన్‌షిఫ్ పోటీలు ఇటీవల గండిపేట మండలం నార్సింగి గ్రామంలో జరిగాయి. జాతీయ కోచ్ కొల్లూరు కృష్ణ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ పోటీలల్లో రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఉన్న మల్లయోధులు పెద్దఎత్తున పాల్గొని తమ సత్తా చాటారు. ఈ పోటీల్లో ఓవరాల్ చాంపియన్‌గా వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన గడీల ప్రకాశ్‌గౌడ్ గధ విజేతగా నిలిచారు. ప్రకాశ్‌సింగ్ గతంలోనూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన రికార్డులున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, స్థానిక నేతలు కార్యక్రమానికి హాజరై చాంపియన్ నిలిచిన ప్రకాష్ సింగ్‌కు నగదు పురస్కారంతో పాటు గధను బహూకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లేష్, మాజీ సర్పంచ్‌లు మాజీ సర్పంచ్‌లు వెంకటేష్‌యాదవ్, ముంగి జైపాల్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎం.సూర్యప్రకాష్, మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్.నర్సింహులు, వట్టినాగులపల్లి గ్రామ మాజీ ఎంపీటీ సభ్యుడు జి.నాగేశ్‌యాదవ్, నార్సింగి, ఖానాపూర్, గండిపేట, పుప్పాలగూడ గ్రామాల మల్లయోధులు, కోచ్‌లు, నిర్వాహకులు జాతీయ కోచ్ క్రిష్ణ పహిల్వాన్, అతని కుమారులు ఆనంద్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి

ఇద్దరు అన్నదమ్ములు దుర్మరణం

★ కౌకుంట్ల గ్రామంలో ఘటన ★ మీర్జగూడలో విషాదం



మృతిచెందిన అన్నదమ్ములు రాజేశ్, విజయ్‌కుమార్



చేవెళ్ల, నమస్తే తెలంగాణ: బైక్ అదుపుతప్పి ఇద్దరు అన్నదమ్ములు మృతిచెందిన సంఘటన శనివారం అర్ధరాత్రి చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో జరిగింది. మీర్జగూడ గ్రామానికి చెందిన ఆవుల స్వామికి ఇద్దరు కుమారులు రాజేశ్ (24), విజయ్‌కుమార్(22). రాజేశ్‌కు 2 ఫిబ్రవరి 2017న నవాబుపేట మండలం చించల్‌పేట్‌కు చెందిన అమ్మాయితో వివాహం జరిగింది. కాగా డిసెంబర్ 30న రాత్రి 10 గంటల సమయంలో రాజేశ్ తన అత్తగారింట్లో పంచాయితీ విషయమై విజయ్‌కుమార్‌తో కలిసి మీర్జగూడ నుంచి బైక్(టీఎస్ 34.4691)పై చించల్‌పేట్‌కు వెళ్లారు. తిరిగి వస్తుండగా కౌకుంట్ల గ్రామంలో మలుపు, మురుగు కాల్వను చూసుకోకుండా నడుపడటంతో బైక్ అదుపుతప్పి ఇద్దరు కిందపడడంతో వారి తలలు పగిలి అక్కడికక్కడే మృతిచెందారు. రాత్రి సమయంలో మలుపు కనబడకపోవడం.. ఆ పక్కనే మురుగుకాల్వ ఉండటంతో మురుగుకాల్వలో మునిగి బోర్ల పడటంతో ప్రాణాలొదిలారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. కుటుంబసభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చేవెళ్ల ఎస్‌ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. కొత్త సంవత్సరానికి ప్రారంభం పలుకబోయే తరుణంలో ఇద్దరు అన్నదమ్ములు మృత్యువాతపడడం కుటుంబసభ్యులు, బంధువులు జీర్ణించుకోలేకపోతున్నారు. మీర్జగూడ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గతంలో వీరి తల్లి కూడా వీరి మాదిరిగానే రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది.

'మరకత శివలింగాన్ని దర్శించుకోవడం సంతోషకరం'



మరకత శివలింగానికి అభిషేకం నిర్వహిస్తున్న సీబీఐ మాజీ జడ్జి, రాష్ట్ర ల్యాండ్ అథారిటీ రెగ్యులేటరీ ప్రిసైడింగ్ ఆఫీసర్ నాగమారుతిశర్మ దంపతులు

శంకర్‌పల్లి రూరల్: చెందిప్ప మరకత శివాలయంలో ఆదివారం సీబీఐ మాజీ జడ్జి, రాష్ట్ర ల్యాండ్ అథారిటీ రెగ్యులేటరీ ప్రిసైడింగ్(LARR) ఆఫీసర్ నాగమారుతీశర్మ దంపతులు ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చాళుక్యుల కాలం నాటి మహిమగల మరకత శివలింగాన్ని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి శివలింగాలు అరుదుగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ శివలింగాన్ని దర్శించుకోవడం పూర్వ జన్మ సుకృతమని పేర్కొన్నారు. చరిత్ర కలిగిన పురాతన ఆలయాలను పరిరక్షించుకోవడంతోపాటు వాటి అభివృద్ధికి ప్రతిఒక్కరూ పాటుపడాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఆలయం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ ఆలయం భవిష్యత్‌లో మహా పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా శంకర్‌పల్లికి చెందిన వ్యాపారవేత్త నాగమారుతిశర్మ దంపతులను సన్మానించారు. అంతకుముందు శంకర్‌పల్లిలోని అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళా నిలయం సంస్కృతి సేవా సమితి కన్వీనర్ దయాకర్‌రాజు, చెందిప్ప సర్పంచ్ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యుడు జైపాల్‌రెడ్డి, నాయకులు సాత ప్రవీణ్, బారాది మోహన్, మధు, రవీందర్ పాల్గొన్నారు.

తగ్గిన న్యూ ఇయర్ జోష్

★ అంతంత మాత్రంగానే కేకుల అమ్మకాలు

షాద్‌నగర్‌టౌన్ : డిసెంబర్ 31 వస్తుందంటే చాలు యువత రెండు మూడు రోజుల ముందు నుంచే నూతన సంవత్సర వేడుకలను ఎలా జరుపుకోవాలో ఓ ప్రణాళిక సిద్ధం చేసుకునేవారు. కానీ ఈ ఏడాది మాత్రం ఆ జోస్ కనిపించలేదు. డీజే, సౌండ్ బాక్స్‌లతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే యువత ఈ ఏడాది అంతగా ఆసక్తి చూపడంలేదు. కేకుల వ్యాపారం పూర్తిగా చిన్నబోయిందని, ప్రత్యేక కేకుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసినా పెద్దగా లాభం చేకూరేలా వ్యాపారం జరుగడం లేదని సంబంధిత వ్యాపారులు వాపోయారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది కేకుల వ్యాపారం తగ్గిపోయింది. పట్టణంలో సుమారు 100కు పైగా కేకుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసినా కొన్ని కేంద్రాలు మినహా మిగతా కేంద్రాల వద్ద అమ్మకాలు అంతంత మాత్రంగానే జరిగాయి. సాధారణ కేకు కేజీ రూ.240-280, కూల్‌కేకు రూ. 350-600, పైన్‌ఆపిల్ రూ.360, బట్టర్‌స్కాచ్ రూ.450, స్ట్రాబెరీ రూ.380, ఆల్మండ్ రూ.480, పిస్తా రూ.480, చాక్లెట్ రూ.650, చాక్లెట్ ఫారెస్ట్ రూ.800, వెన్నెల రూ.340, ఆరెంజ్ రూ.400, బ్లూబేర్రీ 480, వివిధ రకాల బొమ్మలతో కూడిన కేకులు రూ.300-1100 ధరలు పలికాయి. కేకుల విక్రయాలతో పాటు మాంసం, ఇతర వ్యాపారాలు సాధారణంగానే కొనసాగాయి. పలు బేకరీల్లో తయారు చేసిన వివిధ రకాల బొమ్మల కేకులు చూపరులను ఎంతోగానే అకట్టుకున్నాయి.

సీడీపీవో గ్రాండ్ మోడల్ పేపర్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

మెయిన్ నిపుణ తరువాయి

101. స్వధార్ గృహాల్లో వృద్ధ మహిళలు గరిష్ఠంగా ఎన్నేండ్ల వరకు ఉండొచ్చు?
1) ఐదేండ్లు 2) నాలుగేండ్లు
3) మూడేండ్లు 4) రెండేండ్లు

102. ఉజ్వల పథకం అమలు కోసం రాష్ర్టాలు ఎంత శాతం నిధులు భరించాల్సి ఉంటుంది?
1) 10 శాతం 2) 30 శాతం
3) 50 శాతం 4) 25 శాతం

103. POCSO చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2012, నవంబర్ 14 2) 2012, అక్టోబర్ 14
3) 2012, నవంబర్ 24 4) 2012, అక్టోబర్ 24

104. పూర్ణశక్తి కేంద్రాలను ఏ పథకం కింద ఏర్పాటు చేశారు?
1) సబల 2) ఉజ్వల
3) NMEW 4) POCSO ACT

105. NRHM ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2005, ఏప్రిల్ 12 2) 2005, ఏప్రిల్ 21
3) 2005, ఏప్రిల్ 24 4) 2005, ఏప్రిల్ 26

106. మొబైల్ వ్యాక్సిన్ సేవలు ప్రారంభించిన తొలి రాష్ట్రం?
1) తెలంగాణ 2) గోవా
3) హర్యానా 4) కర్ణాటక

107. కింది వాటిలో దేన్ని 'ఇంటర్నేషనల్ బిల్ ఆఫ్ రైట్స్ ఫర్ ఉమెన్'గా పిలుస్తారు?
1) CRC 2) CEDAW
3) UNDHR 4) RGSEAB

108. బాలబంధు పథకాన్ని ఎవరు అమలు చేస్తున్నారు?
1) మానవవనరుల అభివృద్ధి శాఖ
2) కుటుంబ, శిశు సంక్షేమ శాఖ
3) NCPCR 4) NCW

109. 'తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్' అనే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2014, నవంబర్ 24 2) 2015, నవంబర్ 24
3) 2014, నవంబర్ 25 4) 2015, నవంబర్ 25

110. SJGSY పథకంలో ఎన్ని గ్రామీణాభివృద్ధి పథకాలను విలీనం చేశారు?
1) 5 2) 4 3) 6 4) 7

111. ఏ కమిటీ సూచనల మేరకు NRLM ను రూపొందించారు?
1) హషీమ్ కమిటీ 2) రామ్‌ధన్ కమిటీ
3) రాధాకృష్ణ కమిటీ 4) రంగరాజన్ కమిటీ

112. 'ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన' పథకం కింద శాశ్వత వైకల్యం కలిగినప్పుడు ఎంత మొత్తం చెల్లిస్తారు?
1) లక్ష 2) లక్షా యాభై వేలు
3) మూడు లక్షలు 4) 2 లక్షలు

113. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. గ్రామజ్యోతి 1. గంగదేవిపల్లి
బి. హరితహారం 2. చిలుకూరు
సి. మిషన్ కాకతీయ 3. సదాశివపేట
డి. పల్లె ప్రగతి 4. కొడిపల్లి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-2, బి-1, సి-4, డి-3

114. కింది వాటిలో దేన్ని స్టెప్ మైగ్రేషన్ అంటారు?
1) తాత్కాలిక వలసలు 2) సుదీర్ఘ వలసలు
3) గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు
4) పట్టణాల నుంచి గ్రామాలకు వలసలు

115. అంతర్జాతీయ వలస విషయంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్న దేశం?
1) చైనా 2) ఇండియా
3) ఆస్ట్రేలియా 4) బ్రెజిల్

116. దేశంలో అత్యధికంగా కనిపించే వలస రూపం ఏది?
1) రూరల్ టు అర్బన్ మైగ్రేషన్
2) అర్బన్ టు రూరల్ మైగ్రేషన్
3) ఇంటర్నేషనల్ మైగ్రేషన్
4) ఇంట్రా నేషనల్ మైగ్రేషన్

117. ఆల్కహాలిజం అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) అబ్రహం మాస్లో
3) స్పెన్సర్ 4) కొలిన్స్

118. మద్యపానం సేవించేవారిని 5 రకాలుగా వర్గీకరించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) డాన్ కాహలన్
3) మార్షల్ 4) క్లీఫర్డ్ బీర్స్

119. కింది వాటిలో తీవ్రమైన ఆల్కహాల్ సేవనాన్ని గుర్తించండి?
1) α ఆల్కహాలిజం 2) β ఆల్కహాలిజం
3) ε ఆల్కహాలిజం 4) γ ఆల్కహాలిజం

120. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సారా వ్యతిరేక ఉద్యమం ఏ గ్రామంలో ప్రారంభమైంది?
1) కొడిపల్లి 2) గంగదేవిపల్లి
3) దూబగుంట 4) చౌటుప్పల్

121. స్కిల్ ఇండియా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
1) 2015, నవంబర్ 2) 2014, నవంబర్
3) 2015, అక్టోబర్ 4) 2014, అక్టోబర్

122. 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' నినాదం?
1) బెట్టర్ ఇండియా, బ్రైట్ ఇండియా
2) లెట్ అజ్ మేక్ ఇండియా, ద స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్
3) యువ భారత్, నైపుణ్య భారత్
4) యువశక్తి, భారత శక్తి

123. అరిస్టాటిల్ మోడల్ ఆఫ్ కమ్యూనికేషన్‌లో లేని అంశం ఏది?
1) స్పీకర్ 2) స్పీచ్ 3) ఆడియన్స్ 4) సిగ్నల్

124. గ్రేప్‌వైన్ కమ్యూనికేషన్ అంటే ఏమిటి?
1) ఫార్మల్ కమ్యూనికేషన్
2) ఇన్‌ఫార్మల్ కమ్యూనికేషన్
3) వెర్బల్ కమ్యూనికేషన్
4) నాన్‌వెర్బల్ కమ్యూనికేషన్

125. కింది వాటిలో 3D ఉపకరణాన్ని గుర్తించండి?
1) ఏనుగు బొమ్మ 2) ఏనుగు పటం
3) ఏనుగు వీడియో 4) 1, 3

126. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. ఆత్మహత్య ఆలోచనలు 1. Social Group work
బి. మంచినీటి సమస్య 2. Social Action
సి. భూ నిర్వాసితులు 3. Community Organisation
డి. సూక్ష్మ పరపతి 4. Social Case Work
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-4, డి-1
4) ఎ-2, బి-4, సి-1, డి-3

127. కింది వాటిలో వ్యక్తి సేవాపద్ధతి సూత్రం కానిది ఏది?
1) Rapport 2) Venalation
3) Communication 4) Acceptance

128. సంఘ సంక్షేమ కృషి లేదా శాస్త్రం అనేది?
1) ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం
2) సమస్యలకు పరిష్కారం చూపడం
3) సమస్యలకు శాస్త్రీయ పరిష్కారం చూపడం
4) పైవన్నీ

129. వ్యక్తిసేవా పద్ధతికి సంబంధించి 4 'P'లను తెలిపినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

130. సోషల్ డయాగ్నసిస్ అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

131. కింది వాటిలో సోషల్ కేస్‌వర్క్ జోక్యాన్ని గుర్తించండి?
ఎ. రెఫరల్ సేవలు బి. మంత్రణం సేవలు
సి. ప్రదర్శనలు డి. సమూహ చర్చలు
1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

132. సంఘ సంక్షేమశాస్త్రం ఎందుకు వృత్తిగా పరిగణించబడుతున్నది?
ఎ. కోడ్ ఆఫ్ ఎథిక్స్ ఉంది కాబట్టి
బి. శాస్త్రీయ పరిజ్ఞానంపై ఆధారపడి ఉంది కాబట్టి
సి. సమాజంలో దీని సేవలు అవసరం కాబట్టి
డి. వృత్తిపరమైన విలువలు పాటిస్తుంది కాబట్టి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) బి, సి 4) ఎ, సి, డి

133. సోషల్ కేస్‌వర్క్ ప్రాసెస్‌ను గుర్తించండి?
1) ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - స్టడీ - ఎవాల్యేయేషన్ - ఇంటర్వెన్షన్
2) ఇన్‌టేక్ - ఇంటర్వెన్షన్ - స్టడీ - డయాగ్నసిస్ - ఎవాల్యుయేషన్
3) ఇన్‌టేక్ - స్టడీ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్
4) స్టడీ - ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్

134. క్లైంట్ అంటే?
1) సమస్యల్లో ఉన్నవాడు
2) సమస్యల్లో ఉండి సోషల్‌వర్కర్‌ను సహాయం కోరినవాడు
3) వినియోగదారుడు 4) పైవన్నీ

135. సమూహ సేవ ప్రధాన తత్వాన్ని గుర్తించండి?
1) సమూహ అనుభవాల ద్వారా సమస్యలు తీర్చడం
2) చర్చల ద్వారా సమస్య పరిష్కారం
3) పోలికల ద్వారా సమస్య పరిష్కారం
4) పైవన్నీ

136. ఇన్‌వాలెంటరీ గ్రూప్, వాలెంటరీ గ్రూప్ అనే భావనను తెలిపినది ఎవరు?
1) ఫెర్టినాండ్ లోనిస్ 2) సోర్కిన్
3) సాండర్సన్ 4) కూలే

137. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ వర్క్ అనేది ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1944 2) 1936 3) 1924 4) 1928

138. క్షేత్ర సిద్ధాంతాన్ని తెలిపినది ఎవరు?
1) హామిల్టన్ 2) జేమ్స్
3) కర్ట్‌లెవిన్ 4) మెకైవర్

139. కింది వాటిలో కమ్యూనిటీ ఆర్గనైజేషన్ ఎలిమెంట్ కానిది?
1) కమ్యూనిటీ ఆర్గనైజర్ 2) ఏజెన్సీ
3) క్లైంట్ 4) ఇండివిజువల్స్ ఇన్ గ్రూప్

140. 'వర్కింగ్ విత్ కమ్యూనిటీస్' అనే గ్రంథాన్ని రాసినది ఎవరు?
1) రాస్ 2) గాంగ్రేడ్
3) సురేష్ 4) సిద్ధిఖీ

141. అల్మా-అటా డిక్లరేషన్ దేనికి సంబంధించినది?
1) ప్రాథమిక ఆంగ్లం 2) ప్రాథమిక సంరక్షణ
3) టీకాలు 4) పైవన్నీ

142. నల్లగొండ టెక్నిక్ దేనికి సంబంధించినది?
1) నీటిశుద్ధి పద్ధతి 2) కంపోస్ట్ తయారీ పద్ధతి
3) ఘన పదార్థాల నిర్వహణ పద్ధతి
4) ఇమ్యునైజేషన్ పద్ధతి

143. WHO ప్రకారం ఆరోగ్యం అనే నిర్వచనంలో భాగం కాని అంశం ఏది?
1) ఉద్వేగపరమైన అంశం
2) మానసికపరమైన అంశం
3) శారీరకపరమైన అంశం
4) సాంఘికపరమైన అంశం

144. పోలియో మెల్లిటస్‌కు కారణమయ్యే వైరస్ ఏది?
1) అర్బో వైరస్ 2) ఎంటిరో వైరస్
3) లెంటి వైరస్ 4) కరోనా వైరస్

145. 'ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2017 2) 2016 3) 2015 4) 2014

146. 'యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 1995 2) 1985 3) 2001 4) 2013

147. పెంటావాలెంట్ టీకాలో ఎన్ని సంక్రమణ వ్యాధులకు సంబంధించిన టీకాలు ఉంటాయి?
1) ఆరు 2) నాలుగు 3) మూడు 4) ఐదు

148. కిందివాటిలో విటమిన్ C దేనిలో అధికంగా లభిస్తుంది?
1) ఉసిరి 2) నిమ్మ 3) చింతపండు 4) బత్తాయి

149. ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంతమంది జనాభాకు ఆరోగ్య సేవలు అందిస్తుంది?
1) 20,000-30,000 2) 10,000-20,000
3) 5,000-10,000 4) 15,000-25,000

150. USHA అనే క్యాడర్ ఏ పథకంలో భాగంగా ఉన్నది?
1) NRHM 2) NUHM
3) IGNUY 4) NHM

సమాధానాలు

101-1	102-2	103-1	104-3	105-1	106-1
107-2	108-3	109-1	110-3	111-3	112-4
113-1	114-4	115-2	116-1	117-1	118-2
119-3	120-3	121-2	122-2	123-4	124-2
125-1	126-2	127-2	128-3	129-1	130-2
131-1	132-1	133-3	134-2	135-1	136-3
137-2	138-3	139-3	140-4	141-1	142-1
143-1	144-2	145-1	146-2	147-4	148-1
149-1	150-2.				

---

1. చంద్రయాన్-1 ప్రయోగాన్ని ఎప్పుడు నిర్వహించారు?
1) 2007 2) 2008 3) 2009 4) 2010

2. 4500- 5000 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం ప్రయోగించగలిగే భారత అంతరిక్ష నౌక?
1) పీఎస్ఎల్వీ-XL 2) జీఎస్ఎల్వీ- మార్క్ I
3) జీఎస్ఎల్వీ- మార్క్ II 4) జీఎస్ఎల్వీ- మార్క్ III

3. సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రంలో పూర్తిస్థాయిలో ఎన్ని రాకెట్ లాంచింగ్ పాడ్‌లు ఉన్నాయి?
1) 1 2)2 3) 3 4) 4

4. ఇప్పటి వరకు ఎన్ని జీఎస్ఎల్వీ ప్రయోగాలు నిర్వహించారు?
1)7 2)8 3)9 4)10

5. చుట్టూ స్ట్రాప్ -ఆన్ మోటార్లు లేని పీఎస్ఎల్వీ కోర్ అలోన్ రూపం లిఫ్ట్ - ఆఫ్ సమయంలో బరువు ఎంత?
1) 294 టన్నులు 2) 320 టన్నులు
3) 230 టన్నులు 4) 630 టన్నులు

6. ఇస్రో ప్రయోగించిన జపాన్ ఉపగ్రహం?
1) టెక్సర్ 2) అజైల్
3) యూనిబ్రైట్ 4) ప్రొయిటరస్

7. కింది వాటిలో ఇస్రో ఇప్పటి వరకు ఏ దేశ ఉపగ్రహాలను ప్రయోగించలేదు?
1) అల్జీరియా 2) లక్సెంబర్గ్
3) అర్జెంటీనా 4) నైజీరియా

8. ఇస్రో ఇనర్షియల్ సిస్టం యూనిట్ ఎక్కడ ఉన్నది?
1) బెంగళూరు 2) అహ్మదాబాద్
3) తిరువనంతపురం 4) ముంబై

9. అంగారక కక్ష్యలోకి విజయవంతంగా మంగళ్‌యాన్ చేరినట్లు మొదట గుర్తించినది?
1) ఇండియన్ డీప్ నెట్‌వర్క్
2) కాన్‌బెర్రా డీప్ స్పేస్ నెట్‌వర్క్
3) నాసా డీప్ స్పేస్ నెట్‌వర్క్
4) యురోపియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్

10. అంగారకుడిపై ప్రధానంగా ఏ వాయువును గుర్తిస్తే జీవ సంకేతాలకు సమాచారం లభించే అవకాశం ఉంటుంది?
1) అమ్మోనియా 2) మిథేన్
3) హైడ్రోజన్ 4) ఆక్సిజన్

11. చంద్రయాన్-1లో భాగంగా ఏ దేశానికి చెందిన పరికరం చంద్రుడిపై నీటి జాడలను గుర్తించింది?
1) భారత్ 2) అమెరికా
3) బెల్జియం 4) జర్మనీ

12. జీఎస్ఎల్వీ- మార్క్3 నౌక బరువు?
1) 294 టన్నులు 2) 409 టన్నులు
3) 630 టన్నులు 4) 750 టన్నులు

13. ఈశాన్య రాష్ర్టాల్లో అంతరిక్ష సేవలను విస్తరించే లక్ష్యంతో ఏర్పాటైన నార్త్ ఈస్టర్న్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ ఎక్కడ ఉన్నది?
1) యుమియం, మేఘాలయ 2) పాకియాంగ్, సిక్కిం
3) దిస్పూర్, అసోం 4) అగర్తల, త్రిపుర

14. క్రయోజనిక్ ఇంజిన్‌లో వినియోగించే ప్రొపెల్లెంట్?
1) ద్రవ ఆక్సిజన్ 2) డైమిథైల్ హైడ్రోజన్
3) ద్రవ హైడ్రోజన్ 4) పాలిబ్యూటాడైఈన్

జవాబులు: 1-2, 2-1, 3-4, 4-2, 5-3, 6-3, 7-4, 8-3, 9-3, 10-2, 11-2, 12-2, 13-3, 14-1

Hurrah! We won the match

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

JUNIOR INTER ENGLISH

G Vivekananda
Narayana Group of Educational Institutions
Hyderabad



GRAMMAR

SILENT CONSONANTS

1) Kneel	2) Sight	3) Saw
4) Walk	5) Calm	6) Alms
7) Fight	8) Malign	9) Eight
10) Neighbour	11) High	12) Knees
13) Show	14) Hour	15) Frown
16) Answer	17) Dawn	18) Eighty
19) Soften	20) Night	21) Balm
22) Often	23) Foreign	24) Arms
25) Neighbour	26) Tomb	27) Dawn
28) Knife	29) Hour	
30) Column		
31) Wrote	32) Match	33) Hour
34) Poignant	35) Reign	36) Tomb
37) Laughter	38) Morning	39) Eight
40) Grow	41) Morning	
42) Growth	43) Down	
44) Neighbour	45) Warm	46) Saw
47) Custard	48) High	49) Chalk
50) Ought	51) Surprise	
52) Overwhelm	53) Tomorrow	
54) Yesterday	55) Sown	

PARTS OF SPEECH

1. She is the second Indian to achieve such a ranking, after Prakash Padukone in 1980, and the first Indian woman to do so
2. Though a bright student, Saina was unable to complete Intermediate as the grueling schedule left her with little time to attend classes.
3. Ah! It is raining heavily
4. It did not occur to the dear old lady that it' liberty entitled the passenger to walk down the middle of the road, it also entitled cabdriver to drive on the pavement ....
5. I don't want emissions to stay in the air ....
6. The two simplest and commonest words in any language are "yes" and "no".
7. Liberty is not a personal affair only, but' a social contract,
8. Children are a source of joy to the parents
9. Music draws the attention of everyone.
10. What do you mean?
11. Oh, don't be a fool.
12. Now take a look at me
13. Two other people saw you and started to talk
14. I left home, fairly early in life, as I wanted to pursue my studies in a different, larger town.
15. Ah. What a kingly jest was it to open they palm to a beggar to beg!
16. If I were to speak to my wife at home as carefully as I am speaking to you, she should think that I was going mad.
17. The teacher wrote something slowly on the board today.
18. Many people prefer to be takers rather than givers because they are selfish and greedy.
19. A multi facetedpersonality, Tagore was a writer, musician, painter and educationist.
20. It sounds simple but conveys a valuable message.
21. A little girl of just 12 tells us about a little old man's little game?
22. Yesterday afternoon, my mother took me up to London to see the dentist.
23. 'You've never forgotten what? 'my mother asked sternly.
24. At the tender age of eight, when most children of her age were still fast asleep, a little girl in Hyderabad would get up at 4 am.
25. In 2015 Saina was ranked No.1 in the world by the world Badminton Federation after she clinched the India open BWF super series.
26. A Child prodigy, Sarojini Naidu started writing poetry, early.
27. Sarojini Naidu was the first woman president of the Indian National congress.
28. Many people think that they would be happy if they had a lot of wealth.
29. The story traces the downfall of a man who is overcome by greed.
30. People quite often fight for the rights
31. On the Rule of the Road
32. We must prevent nature from saying farewell.
33. Let's firstly take part in the global debate.
34. "The medal is a short story that fills the reader with a sense of fear and suspense.
35. Almost four years have passed since the incident took place.
36. The rain in Spain Stays mainly in the plain
37. Viraj and mahaima loved each other
38. Whose is this book?
39. It is a costly dress
40. Simla is a cool place
41. There are many shops in our area
42. Parimala walked very fast to the office today
43. Jayakrishna calmliy entered the room
44. Come here now
45. Both srihan and srihith are fond of playing golf
46. He drinks neither tea nor coffee
47. I hurt myself
48. This is not my mobile
49. She is sick but active
50. Hurrah! We won the match

Mention the number of syllables in any four of the following words

1. family	2. Reign
3. One	
4. Alas	5. Natural
6. Greeting	7. Clearly
8. Arrive	9. Knit
10. Snow	11. Sharp
12. Perpetrate	13. Avidly
14. Relentless	15. Important
16. Pleasure	17. Freeze
18. Mould	19. Disconcerted
20. tournament	21. Friend
22. Eighteen	23. Synonym
24. Absolute	25. Agitate
26. Quick	27. Insolently
28. Knight	29. Tiger
30. Fuming	31. Measly
32. Googly	33. Moral
34. Ridiculous	35. Delightfully
36. mother	37. Friendly
38. Dictation	
39. Corporation	
40. Together	41. Moral
42. Praying	43. Arrive
44. Prepare	45. Widow
46. Forgo	47. Scrutiny
48. Stumping	49. Eye ball
50. Spurious	51. Staunch
52. Liberty	53. Friendliest

key

Silent consonants

1. Knee- k	2. Sight- gh
3. Saw- w	4. Walk- l
5. Calm- l	6. Alms- l
7. Fight- gh	8. Malign- g
9. Eight- gh	10. Neighbor- gh, r
11. High- gh	12. Knees- k
13. Show- w	14. Hour- h
15. Frown- w	16. Answer- w
17. Dawn- w	18. Eighty- gh
19. Soften- t	20. Hight- gh
21. Balm- l	22. Often- t
23. Foreigh- g	24. Arms- r
25. Neighbor- gh, r 26. Tomb- b	
27. Dawn- w	28. Knife- k
29. Hour- h	30. Column- n
31.Wrote- w, e	32. Match- t
33. Hour- h	34. Poignant- n
35. Reign- g	36. Tomb- b
37. Laughter- gh, r	38. Morning- r
40. Eight- gh	41. Grow- w
42. Growth- w	43. Down- w
44. Neighbour- gh, r	45. Warm- r
46. Saw- w	47. Custard- r
48. High- gh	49. Chalk- l
50. Ought- gh	51. Surpise- r, e
52. Overwhelm- h	53. Tomorrow- w
54. Yesterday- y, r	55. Sown- w

PARTS OF SPEECH

1. She-Pronoun, Second - Adjective, in-preposition, and-Conjuction
2. Though - conjuction, Saina-Noun, left-verb, little-Adjective
3. Ah-Interjection, heavily-Adverb
4. Occur-verb, liberty-noun, down-preposition, middle-Adjective, on-preposition
5. want-verb, in-preposition
6. commonest-Adjective, language-noun
7. Affair-noun, But-conjuction
8. Are-verb
9. Draws-verb, everyone-pronoun
10. You-pronoun
11. Fool-Adjective
12. Now-Adverb
13. Two-Adjective and-conjuction
14. Home-noun, in-preposition, wanted-verb, larger-Adjective
15. Ah-interjection, kingly.......-Adverb, was-verb
16. were-verb, at-preposition, as-conjuction, you-pronoun, mad-Adject
17. wrote-adjective, slowly-adverb, today-Adverb
18. Many-pronoun, prefer-verb, rather-Adverb, because-conjuction selfish-Adjective
19. Faceted-Adjective, personality-noun, musician-noun
20. Sounds-verb, Simple-Adjective, conveys-verb, valuable-Adjective
21. Just-Adjective, about-preposition, little-Adjective
22. yesterday-Adverb, my-adjective, See-verb
23. Never-adverb, what-pronoun, my-adjective, sternly-adverb
24. Tender-Adjective, most-adverb, still-adverb, asleep-adjective
25. Ranked-verb, world-noun, clinched-verb
26. prodigy-noun, poetry-noun, early-adverb
27. first-Adjective, woman-noun
28. many-adverb, think that-verb, if-conjuction, wealth-noun
29. downfall-noun, who-pronoun, overcome-verb
30. quite often-adverb, the-adjective
31. on-preposition, rule-noun
32. must-verb, nature-noun, farewell-noun
33. firstly take-adverb, global-noun
34. short-adjective, fills-verb, with-preposition, fear-verb
35. Almost-Adjective, passed-verb, incident-noun
36. rain-noun, spain stays mainly-adverb, plain-noun
37. Each other-adverb
38. whose-pronoun
39. costly-adverb
40. cool-adjective
41. many-adverb
42. very fast-adverb today-noun
43. calmiy-Adverb
44. here now - adverb
45. both-pronoun, and-conjuction
46. neither-conjuction, nor-conjuction
47. myself-pronoun
48. This-pronoun
49. but-conjuction
50. Hurrah!-Interjection

Syllables

1. family-3	2. reign-3
3. One-1	4. Alas-2
5. Natural-3	6. Greeting-2
7. Clearly-2	8. Arrive-2
9. Knit-1	10. Snow-1
11. Sharp-1	12. Perpetrate-4
13. Avidly-3	14. Relentless-3
15. Important-3	16. Pleasure-2
17. Freeze-1	18. Mould-1
19. Disconcerted-4	
20. tournament-3	
21. Friend-1	22. Eighteen-2
23. Synonym-3	24. Absolute-3
25. Agitate-3	26. Quick-1
27. Insolently-4	28. Knight-1
29. Tiger-2	30. Fuming-2
31. Measly-2	32. Googly-2
33. Moral	
34. Ridiculous-4	
35. Delightfully-4	36. mother-2
37. Friendly-2	38. Dictation-3
39. Corporation-4	40. Together-3
41. Moral-2	42. Praying-2
43. Arrive-2	44. Prepare-2
45. Widow-2	46. Forgo-2
47. Scrutiny-3	48. Stumping-2
49. Eye ball-2	50. Spurious-3
51. Staunch-1	52. Liberty-3
53. Friendliest-3	

సీఎం సహాయ నిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



ఇబ్రహీంపట్నంరూరల్ : సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్ : ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నెర్రపల్లి గ్రామానికి చెందిన దూసరి ముత్యాలుకు రూ.28వేలు, నిమ్మల రమణికి రూ.24వేల సీఎం సహాయనిధి చెక్కులను నగరంలోని ఆయన నివాసంలో అందజేశారు. ముత్యాలు, రమణిలు అనారోగ్యంతో గతంలో దవాఖానలో చికిత్స పొందడంతో దవాఖాన ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి వీరికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి పథకం ఆసరాగా నిలుస్తుందన్నారు. ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నారన్నారు. నియోజకవర్గానికి ఇప్పటి వరకు సీఎం సహాయనిధి పథకం కింద కోట్ల రూపాయలు విడుదలయ్యాయని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ జిల్లా నాయకులు నిమ్మల ప్రసాద్‌గౌడ్, నాయకులు వెంకటేశ్, కాశీపతి, సాయి కిరణ్ తదితరులున్నారు.

సీఎం సహాయ నిధి అందజేత



మంచాల : సూర్యకు సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎంపీపీ జయమ్మ

మంచాల : మండలంలోని ఆంబోతుతండా గ్రామానికి చెందిన కే సూర్యకు రూ.20వేల సీఎం సహాయ నిధి చెక్కును ఎంపీపీ గుండమోని జయమ్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని, గతంలో కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్యం చేయించుకోవాలంటేనే ఎంతో ఇబ్బందిగా ఉండేదన్నారు. నేడు కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్యం చేసుకున్న బాధితులకు ఆదుకనేందుకు సీఎం సహాయనిధి కింద డబ్బులను అందజేస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో లోయపల్లి ఎంపీటీసీలు ఉయ్యాల కృష్ణ, రఘు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంబుల కిషన్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ బుస్సు పుల్లారెడ్డి, మాజీ పార్టీ మండలాధ్యక్షుడు చిందం రఘుపతి, నాయకులు గుండమోని మల్లేశ్, లింగంనాయక్, దూసరి భూషన్‌గౌడ్ తదితరులున్నారు.

'ఎమ్మెల్యే సహకారంతో మండలం అభివృద్ధి'

ఇబ్రహీంపట్నంరూరల్ : ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సహకారంతో మండలం 2017 సంవత్సరంలో అభివృద్ధిలో ముందంజలో ఉందని టీఆర్ఎస్ మండల నాయకులు, దండుమైలారం రామలింగేశ్వరస్వామి ఆలయకమిటీ చైర్మన్ రవణమోని జంగయ్యముదిరాజ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే కోట్లాది రూపాయల నిధులు కేటాయించి మండలాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచారన్నారు. 2017సంవత్సరంలో జరిగిన అభివృద్ధి కంటే 2018సంవత్సరంలో మరింత అభివృద్ధిలో ఎమ్మెల్యే సహకారంతో దూసుకుపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేతోపాటు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

7న ఆయుత ధర్మదీక్ష

మంచాల: పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం జనవరి 7న ఆయుత ధర్మదీక్షను నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శుల సంఘం మండలాధ్యక్షుడు రాజ్‌కుమార్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం సభ్యులతో కలిసి ధర్మదీక్ష వాల్‌పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు.

24గంటల విద్యుత్‌తో రైతులకు పూర్తి భరోసా

- టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, నమస్తేతెలంగాణ: వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేయడంతో రైతుల్లో మరింత భరోసా నిచ్చారని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో టీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలపై రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ ఉండదని అప్పట్లో ప్రతిపక్షాలు ప్రచారం చేశాయని, రాష్ట్రం ఏర్పడిన తరువాత వారి ప్రచారాన్ని తిప్పికొట్టి రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా చిన్నతరహా పరిశ్రమలకు కూడా కావాల్సినంత విద్యుత్ సరఫరా చేయగలిగిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. ప్రభుత్వం 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నందున రైతులే స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని కోరారు. హైదరాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేయడమే కాకుండా టెక్నాలజీ పరంగా రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడానికి మంత్రి కేటీఆర్ చేసిన కృషిని ప్రపంచ దేశాలు సైతం పొగుడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలపై కరపత్రాన్ని కూడా విడుదల చేశారు. అనంతరం యాచారం మండలం మంతన్‌గౌరెల్లికి చెందిన ఫ్రెండ్స్‌యూత్‌కు క్రికెట్ కిట్టును అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గులాం సందాని, శ్రీనివాస్‌నాయక్, రాజశేఖర్‌రెడ్డి, అరవింద్, ఫైజల్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు నగరవాసులు మృతి

మంచాల: శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన తెలిసిందే. పోలీసుల వివరాల ప్రకారం.. మంచాల పోలీసుస్టేషన్ పరిధిలోని ఆగాపల్లి సాగర్‌రహదారిపై మాల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కూరగాయల బొలేరో ముందు వెళ్తున్న ట్రక్కు సడన్‌బ్రేక్ వేయడంతో అదికూడా సడన్‌బ్రేక్ వేసింది. వెనకాలే వస్తున్న సాంట్రోకారు బొలోరో వాహనాన్ని ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న మహేశ్‌గౌడ్(19), సాయికుమార్(22)అక్కడికక్కడే మృతిచెందారు. సురేశ్ తీవ్ర గాయాలపాలై నగరంలో చికిత్స పొందుతున్నాడు. ఎల్‌బీనగర్ కాకతీయ కాలనీకి చెందిన ఈ ముగ్గురు నిఖిల్ చిట్‌ఫండ్‌లో ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. శనివారం ఉదయం చిట్‌ఫండ్ పని నిమిత్తం నల్గొండ జిల్లా డిండికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆదివారం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు మృతదేహాలను అందజేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు మంచాల ఎస్ఐ రఘుకుమార్ తెలిపారు.

అంగన్‌వాడీ ఉద్యోగాల్లో దివ్యాంగులకు 4శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు జంగయ్య

మంచాల : అంగన్‌వాడీ ఉద్యోగాల్లో దివ్యాంగులకు 4శాతం రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించాలని వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కాళ్ల జంగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తల నియామకాల్లో దివ్యాంగులకు నాలుగుశాతం రిజర్వేషన్లు కల్పించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఉద్యోగావకాశాల్లో కూడా రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ నాయకుడు ఏర్పుల మల్లేశ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఆదిబట్ల ఎస్ఐ కృష్ణంరాజుకు ఉద్యోగోన్నతి



ఆదిబట్ల: ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కృష్ణంరాజుకు సీఐగా ఉద్యోగోన్నతి లభించింది. రాచకొండ కమిషనరేట్‌లో పోస్టింగ్ ఇస్తూ ఆయనకు సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. కృష్ణంరాజు 2007లో ప్రొబేషనరి ఎస్ఐగా పోలీసు శాఖలో చేరారు. 2008లో ఎల్‌బీనగర్ ట్రాఫిక్ ఎస్ఐగా, తర్వాత యాచారం, వనస్థలిపురం, ఆదిబట్ల ఎస్‌గా పనిచేశారు. ఆదిబట్లలో కృష్ణంరాజు ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకుని మంచిపేరు తెచ్చుకున్నారు.

గీత కార్మికుల సంఘం

జిల్లా కార్యదర్శిగా రమేశ్‌గౌడ్



రమేశ్‌గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న గీత కార్మికుల సంఘం నాయకులు

హయత్‌నగర్: తెలంగాణ కల్లు గీత వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శిగా రాగన్నగూడ గ్రామానికి చెందిన మట్ట రమేశ్‌గౌడ్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐలు వెంకన్న ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. జిల్లా కల్లుగీత కార్మికుల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పథకాలపై గౌడ కులస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. అనంతరం రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. జిల్లాలో కల్లుగీత వృత్తిదారుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తానన్నారు. గౌడ కులస్తులను సంఘటితం చేసి వృత్తిదారుల ఐక్యతకు కృషి చేస్తానన్నారు. గీత కార్మికుల సమ్యలపై శక్తి వంచన లేకుండా పని చేయడంతో పాటు సంఘం బలోపేతానికి పాటుపడుతానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవుని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు యాదగిరిగౌడ్, గజ్జె సందీప్‌గౌడ్, రవిగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పల్టీ కొట్టిన డీసీఎం - వెయ్యి కోళ్లు మృత్యువాత



డీసీఎం పల్టీకొట్టడంతో మృత్యువాతపడిన కోళ్లు

ఇబ్రహీంపట్నం, నమస్తేతెలంగాణ : కోళ్ల వ్యాన్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొని పల్టీకొట్టడంతో సుమారు వెయ్యి కోళ్లవరకు మృత్యువాతపడిన సంఘటన మండల కేంద్రంలోని మంచాల రోడ్డులో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాల ప్రకారం మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలో కోళ్లఫారాల నుంచి కోళ్లను నింపుకుని వస్తున్న డీసీఎం ఇబ్రహీంపట్నం సమీపంలోకి రాగానే అదుపు తప్పి చెటును ఢీకొని పల్టీకొట్టింది. ఈ ఘటనలో డీసీఎంలో ఉన్న సుమారు వెయ్యి కోళ్ల వరకు మృత్యువాతపడ్డాయి. బండిలో ఉన్న వ్యక్తులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

భూ సర్వేతో మూడు తరాల సమస్య తీరింది : ఆర్ఐ బ్రహ్మాం

పెద్దఅంబర్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంతో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్దఅంబర్‌పేట నగరపంచాయతీ పరిధిలోని పసుమాములకు చెందిన మూడు తరాల కుటుంబాలకు న్యాయం జరిగిందని ఆర్ఐ బ్రహ్మాం అన్నారు. ఈ మేరకు సదరు కుటుంబీకులైన పందికొక్కుల ఎల్లమ్మ, ముత్తమ్మ, రాములుకు గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొర్ర నవీన్‌గౌడ్ ఆర్ఐ బ్రహ్మాంతో కలిసి ఆదివారం భూ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బాటసింగారం రైతుసేవా సహకార సంఘం డైరెక్టర్ కొత్తపల్లి మోహన్‌రెడ్డి, వీఆర్వో రాములు, పీ మురళీ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



బాధితులకు ప్రొసిడింగ్‌లను అందజేస్తున్న వీఆర్వో రాములు

చేవెళ్ల

పరిశ్రమల కల్పనకు కృషి

★ 6 లైన్లతో నేషనల్ హైవే నిర్మాణం
★ రూ.8కోట్ల నిధులతో చించల్‌పేట్-చిట్టిగడ్డ స్టేషన్, ముబారక్‌పూర్-పర్వేద మధ్య మూసీ వాగుపై బ్రిడ్జీల నిర్మాణం పనులకు త్వరలో శంకుస్థాపన
★ ఎమ్మెల్యే యాదయ్య


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల, నమస్తే తెలంగాణ: చేవెళ్ల నియోజకవర్గంలో కొత్త సంవత్సరంలో పరిశ్రమల కల్పనకు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. ఆదివారం చేవెళ్లలో నూతనంగా నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి చేసుకుని త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుందన్నారు. నియోజకవర్గంలోని షాబాద్ మండల పరిధి సీతారాంపూర్, చందన్‌వెళ్లి తదితర ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటికే నిర్ణయించినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి సర్వే కొనసాగుతున్నదన్నారు. చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో పెద్ద పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్-బీజాపూర్ ప్రధాన రహదారి మొయినాబాద్, చేవెళ్ల మీదుగా 6 లైన్లతో నేషనల్ హైవే నిర్మాణం జరుగనుందని తెలిపారు. మొయినాబాద్, చేవెళ్ల మండలాల పరిధిలో బైపాస్ రోడ్ల నిర్మాణం చేయనున్నట్లు చెప్పారు. నవాబుపేట మండలం చించల్‌పేట్-చిట్టిగడ్డ స్టేషన్ మధ్య, ముబారక్‌పూర్-పర్వేద మధ్య మూసీ వాగుపై బ్రిడ్జీల నిర్మాణం(రూ.8కోట్ల నిధులతో) పనులకు త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.


లబ్ధిదారుకు చెక్కును అందిస్తున్న ఎమ్మెలే యాదయ్య, ఎంపీపీ బాలరాజు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. చేవెళ్ల మండల పరిధి మల్లారెడ్డిగూడకు చెందిన కంసమ్మకు రూ.24వేలు, చేవెళ్లకు చెందిన వెంకటేశ్‌కు రూ.12వేలు, న్యాలటకు చెందిన అనితకు రూ.40,500, ఊరెళ్లకు చెందిన నర్సింహులుకు రూ.12వేలు, గుండాలకు చెందిన కమల్‌రెడ్డికి రూ.28వేలు, గొల్లగూడకు చెందిన సువర్ణకు రూ.48వేలు, ఆలూరుకు చెందిన బాలేశ్వరికి రూ.24వేల చొప్పున మొత్తం రూ.లక్షా88వేల500 అందించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, మండల అధ్యక్ష, కార్యదర్శులు రామేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్, గుడిమల్కాపూర్ డైరెక్టర్ యాదగిరి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు రవి, సర్పంచ్ శ్యామలయ్య, ఎంపీటీసీ సభ్యుడు నర్సింహారెడ్డి, నాయకుడు అయిలయ్య ఉన్నారు.


కాలనీవాసుల ఇంటి పరిసరాల్లో పెరిగిన తుమ్మ చెట్లు

అడవిలా శంకర్‌పల్లి రైల్వే యార్డు

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి రైల్వేస్టేషన్ యార్డు ఒక అడవిలా మారింది. రైల్వే యార్డుకు ఒక పక్క పంట పొలాలు మరో పక్క భవనాలున్నాయి. మధ్యలో సుమారు 5 ఎకరాలలో మురికి తుమ్మ చెట్లు ఏపుగా పెరిగి అడవిని తలపిస్తున్నాయి. జనారణ్యంలో అడవిలా యార్డు మారడంతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అడవిలా పెరిగిన దట్టమైన మురికి తుమ్మ చెట్లల్లో వివిధ రకాల పాములు నివాసముంటున్నాయి. అవి ఇండ్ల మధ్య సంచరిస్తుండడంతో కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. రైల్వే అధికారులు రైల్వేస్టేషన్‌పై చూపుతున్న శ్రద్ధ ఈ యార్డుపై చూపకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని ఆయా కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 5 సంవత్సరాల క్రితం రైల్వే శాఖ వారు తాండూరు, వికారాబాద్, లింగంపల్లి రైల్వేస్టేషన్లతోపాటు శంకర్‌పల్లి రైల్వే స్టేషన్‌ను ఆదర్శ రైల్వేస్టేషన్‌గా ప్రకటించి స్టేషన్ భవనాలను ఆధునీకరించారు. పాత స్టేషన్ భవనాన్ని పూర్తిగా తొలగించి దాని స్థానంలోనే నూతన భవనాన్ని నిర్మించారు. నాలుగు రోజుల క్రితం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తాండూరు, వికారాబాద్ రైల్వేస్టేషన్లకు వస్తుండడంతో ట్రాక్‌కు దగ్గరగా ఉన్న చెట్లను మాత్రమే రైల్వే అధికారులు జేసీబీతో తొలగించి చేతులు దులుపుకున్నారని స్థానికులు మండిపడుతున్నారు. వెంటనే యార్డులో ఉన్న మురికి తుమ్మ చెట్లను తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచి వివిధ రకాల మొక్కలు నాటాలని డిమాండ్ చేస్తున్నారు.

'ప్రజల్లో మంచి గుర్తింపు వచ్చేలా పనిచేయాలి'


వీఆర్వో దత్తాత్రేయను సన్మానిస్తున్న తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి

శంకర్‌పల్లి రూరల్: అధికారులు ప్రజల్లో మంచి గుర్తింపు వచ్చేలా పనిచేయాలని శంకర్‌పల్లి తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వీఆర్వో దత్తాత్రేయ ఉద్యోగ విరమణ కార్యక్రమం శంకర్‌పల్లి తహసీల్దార్ కార్యయలంలో నిర్వహించి దత్తాత్రేయను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ఏ గ్రామంలో పనిచేసినా మంచి గుర్తింపు పొందేలా విధులు నిర్వహించాలని చెప్పారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఎంఆర్ఐ నర్సింహులు, వీఆర్వో నర్సింహారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


జనవాడలో రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి

పకడ్బందీగా భూ రికార్డుల ప్రక్షాళన

శంకర్‌పల్లి రూరల్: మండలంలోని జనవాడ, సింగాపురం, కొండకల్ గ్రామాల్లో రెవెన్యూ రికార్డుల గ్రామ సభలను నిర్వహించారు. గ్రామాల్లో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి అక్కడికక్కడే ప్రొసీడింగ్ కాపీలను అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించామని తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని చెప్పారు. రికార్డుల తప్పిదాలు, విరాసత్, మ్యూటేషన్ తదితర సమస్యలు పెండింగ్‌లో ఉంటే ఆయా గ్రామాల వీఆర్వోలు, రెవెన్యూ అధికారులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ మల్లారెడ్డి, మండల ఎంఆర్ఐ నర్సింహులు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

2న శంకర్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం జనవరి 2న మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ మాల చిన్న నర్సింలు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ రాధ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు జరిగే ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆమె కోరారు.

కోటి ఆకాంక్షల కొత్త సంవత్సరం..!

కొత్త సంవత్సరంలో అందరి ఆకాంక్షలు నెరవేరాలి. ఒకరిపై మరొకరికి ప్రేమ అప్యాయతలు పెరిగి జీవితం ఆనందదాయకంగా సాగిపోవాలి. అన్నం పెట్టే రైతన్నకు ఎలాంటి ఆపదలు రాకూడదు. నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండాలి. కాలగర్భంలో మరో ఏడాది కరిగిపోతున్నది. కొత్త ఏడాది తలుపుతడుతున్నది. కొందరికి చేదు.. మరికొందరికి తీపి జ్ఞాపకాలను మిగులుస్తూ 2017 వెళ్లిపోయింది.. మీ కలలు నిజం చేస్తానంటూ కోటి ఆశలను మోసుకొని 2018 అడుగుపెట్టింది. ఈ ఏడాదంతా శుభం జరగాలని, జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరుకోనివారుండరు. కొత్త సంవత్సరంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకూడదని ప్రజాప్రతినిధులు, అధికారులు తమ మనోభావాలను నమస్తే తెలంగాణతో పంచుకున్నారు. -షాబాద్

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి
– రవికుమార్, ఎస్ఐ



పోలీస్‌స్టేషన్‌కు వెళితే తమకు న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్ని ప్రజలకు కలిగించడమే నా లక్ష్యం. కొత్త ఏడాదిలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి. నేరాల అదుపునకు సహకరించాలి. పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో పర్యటించి ఆత్మహత్యలు, దొంగతనాలు, రోడ్డుప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం.

రైతులకు మంచి జరగాలి
– వెంకటయ్య, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్



ఈ సంవత్సరం రైతులకు మంచిగా పంటలు పండాలి. పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తున్నది. రైతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది. ఈ కొత్త సంవత్సరంలో అంతా మంచే జరగాలి. రైతుల కష్టాలన్నీ దూరం కావాలి. కొత్త ఏడాదిలో మండల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.

అంకితభావంతో పనిచేస్తా
– పద్మావతి, ఎంపీడీఓ



ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో విధులు నిర్వహిస్తాను. అందరి సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తాను. సమన్వయంతో పనిచేస్తే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చు. కొత్త సంవత్సంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలి. అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి.

నూతనోత్తేజం వెల్లివిరియాలి : లక్ష్మి, జడ్పీటీసీ



కొత్త ఏడాదిలో ప్రతీ ఒక్కరిలో నూతనోత్తేజం వెల్లివిరియాలి. కష్టపడి పని చేస్తూ వ్యక్తి శ్రేయస్సుతోపాటు సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి. గత చేదు అనుభవాలను మరిచి కొత్త ఒరవడితో ముందుకు సాగాలి. ఈ నూతన సంవత్సరంలో ప్రతీ హృదయం పల్లవించి చల్లని భావావేశం ఉషోదయపు కిరణాలై నవతకు నాంది పలకాలని నా కోరిక.

మరో వసంతం వెళ్లిపోయింది : జ్యోతి, ఎంపీపీ



చూస్తుండగానే మరో వసంతం వెళ్లిపోయింది. చేతులు చాచి వచ్చిన అల వచ్చిన దారికి వెళ్లిపోయినట్లు.. ఓ 2017.. మా మదిలో నువ్వొక వెచ్చటి జ్ఞాపకం.. కొత్త ఏడాదిలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలి. యువత మంచి మార్గంలో ముందుకు సాగాలి.

అన్ని వర్గాల వారికి మంచి జరగాలి
– వెంకట్‌యాదవ్, సర్పంచ్



కొత్త సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలి. ముఖ్యంగా గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారికి సేవలు చేస్తాను. వివిధ రకాల పనులు చేస్తూ ఉపాధి పొందుతున్న కూలీల జీవితాలు మరింత మెరుగుపడాల్సి ఉంది. సరికొత్త జీవనానికి తీపి గుర్తుగా కొత్త ఏడాది ఉండాలని ఆకాంక్ష.

రైతులు మనోస్థైర్యం పెంచుకోవాలి
– సంయుక్త, వ్యవసాయాధికారి



కరువు, వరదలు లేకుండా వ్యవసాయం సాఫీగా సాగాలి. రైతే రాజు అన్న నానుడిని నిలబెట్టేలా ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో అన్నదాతలకు ఆత్మస్థైర్యాన్ని ఇచ్చే విధంగా సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు నా వంతు కృషి చేస్తా. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తా.


తంగడ్‌పల్లి లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రామ్మోహన్ దంపతులు

ఎస్ఐ క్రాంతికుమార్‌కు సన్మానం


క్రాంతికుమార్‌ను సన్మానిస్తున్న సేవా ఫౌండేషన్ సభ్యులు

శంకర్‌పల్లి : శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న క్రాంతికుమార్ సీఐగా పదోన్నతి పొందినందుకు ఆదివారం పలువురు నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సేవా ఫౌండేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.నరేష్‌కుమార్(సతీష్), విశ్వేశ్వర్‌రావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కె.ప్రతాప్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏ.నర్సింహారెడ్డి, చేవెళ్ల జైరాంరెడ్డి, టీయూపీఎస్ మండల అధ్యక్షుడు కవ్వగూడెం శ్రీను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐ క్రాంతికుమార్ శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో 15 నెలలుగా విధులు నిర్వహించారన్నారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ శాంతి భద్రతలను కాపాడారని కొనియాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులున్నారు.

3న షాబాద్‌లో సావిత్రీబాయిపూలే విగ్రహావిష్కరణ

షాబాద్ : ఈ నెల 3న ఉదయం 11 గంటలకు షాబాద్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో చదువుల తల్లి సావిత్రీబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టఫ్ జిల్లా కార్యదర్శి కడమంచి నారాయణదాస్ అన్నారు. ఆదివారం షాబాద్‌లో విగ్రహావిష్కరణ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క, వక్తలు హాజరవుతారన్నారు. ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

స్వాగతం పలకండిలా..

- చిన్న అలవాటు..పెద్ద మార్పులు
- కాలాన్ని సద్వినియోగం చేసుకుంటేనే ముందడుగు

అంబర్‌పేట/చందానగర్ (నమస్తే తెలంగాణ)

''నీలో ఉన్న శక్తులను వెలికితీసి ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తే నీవు ఏదైనా సాధించవచ్చు..నీలో దాగి ఉన్న సరైన ప్రణాళికలే నిన్ను ముందుకు నడిపిస్తాయి''.

–స్వామి వివేకానంద.

జీవితం అంటే కాలం. కాలాన్ని వృథా చేసుకోవడం అంటే జీవితాన్ని వృథా చేసుకోవడమే.

–స్వామి దయానంద

ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 365 రోజులే ఉంటాయి. ఇది వృద్ధులకైనా, పిల్లలకైనా, యువతీ యువకులకైనా.., చివరకు పేద, ధనికుడికైనా ఈ రోజుల్లో ఎటువంటి తేడా ఉండదు. కొందరు ఈ రోజులను ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత వ్యక్తులుగా ఎదిగితే మరికొందరు కాలాన్ని వృథా చేసుకుంటారు. ప్రతి కొత్త సంవత్సరానికి ముందు ఏదో ఒక మంచి నిర్ణయంతో స్వాగతం చెప్పాలని చాలామంది అనుకుంటారు. దీనికి ముందుగా కొంత కసరత్తు కూడా చేస్తారు. నూతన సంవత్సరంలో అయినా పనికిరాని అలవాట్లకు స్వస్తి చెప్పి జీవితాన్ని నూతనంగా తీర్చిదిద్దుకోవాలని అన్ని వర్గాల వారూ తీర్మానాలు కూడా చేసుకుంటూ ఉంటారు. అయితే కొందరు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లి వారి ఆలోచనలను పూర్తిస్థాయిలో అమలు చేస్తే, మరికొందరు చిన్నపాటి ప్రయత్నం కూడా చేయకుండా విడిచిపెట్టేస్తారు. మరికొందరు కొత్త ఏడాదిలో మంచి ఆలోచనలతో ముందుకెళ్దామని అనుకున్నా ఏ విధంగా చేయాలో తెలియక మిన్నకుండిపోతుంటారు.



సాధ్యమైన లక్ష్యాల ఎంపిక...

నూతన సంవత్సరంలో మార్పు చెందాలని, ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆలోచనలు చేసే ముందు సాధ్యాసాధ్యాలను ముందుగా తెలుసుకోవాలి. ఈ నిర్ణయాలు కూడా సాధ్యమైనవిగా ఉన్నాయో? లేదో? కూడా పరిశీలించి లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి. వాటిని చేరుకునే వరకు చివర నిమిషం వరకు ప్రయత్నం చేయాలి.

శారీరక దృఢత్వం దిశగా..



మారుతున్న ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, శరీర వ్యాయామం లేకపోవడం వల్ల ప్రతి ఒక్కరిని స్థూలకాయం అనే సమస్య వెంటాడుతున్నది. దీనివల్ల చాలా అనారోగ్య సమస్యలు కూడా వస్తున్నాయి. దీనిపై నూతన సంవత్సరంలో సరైన ప్రణాళిక రూపొందించుకోవాలి. ప్రతి రోజు వ్యాయామం చేస్తూ శరీర బరువును తగ్గించుకోవడంతో పాటు మరింత ఆరోగ్యంతో పాటు చురుకుగా ఉండడానికి ఆలోచనలు చేయాలి.



భవిష్యత్తు ప్రణాళిక

చాలామంది యువత, యువకులు సరైన భవిష్యత్తు ప్రణాళిక లేకుండా ఏదో కోర్సులను చదివేస్తుంటారు. నచ్చిన పని చేస్తుంటారు. వీరు ఎటువంటి లక్ష్యాలను నిర్దేశించుకోకుండా గడిపేస్తుంటారు. ఈ విధంగా చేయడం వల్ల వీరికి అవకాశాలు తగ్గుతాయి. ఇలా కాకుండా ముందుగానే లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని అవసరమైన కోర్సుల్లో ప్రవేశం పొందుతూ జీవితంలో త్వరగా స్థిరపడడానికి అవకాశాలుంటాయి. నిర్ణయంలో చిన్నపాటి మార్పురావడం వల్ల వీరి జీవితంలో పెద్ద మార్పునకు దారితీస్తుంది.

దురలవాట్లకు దూరం..



మద్యం, పొగతాగడం వంటి దురలవాట్లు నేడు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఈ వ్యసనాల నుంచి దూరం కావాలని బలంగా నూతన సంవత్సరంలో నిర్ణయం తీసుకోవాలి. కొందరికి ఇటువంటి అలవాట్లు లేకపోయినా స్నేహితులు, వ్యసనపరుల ప్రోద్బలంతో వీటి బారినపడుతుంటారు. ఇటువంటి వారికి సాధ్యమైనంత దూరం వెళ్లాలి. మద్యం, సిగరెట్లను ప్రణాళిక ప్రకారం తగ్గించుకుంటూ చివరికి పూర్తిగా వీటి నుంచి దూరం చేసుకోవాలి. ఈ ఒక్క నిర్ణయం వల్ల వారి కుటుంబాల్లో ఎంతో ఆనందం వ్యక్తమవుతుంది. మద్యం తాగే బదులు వాటి స్థానంలో ఆరోగ్యకరమైన పానీయాలను తీసుకోవాలి.

సామాజిక బాధ్యత



సమాజం తనకు ఏం ఇవ్వలేదని ప్రతిరోజూ అనుకోకుండా, సమాజానికి మనం ఏమిచ్చాం అనేది కూడా ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ప్రశ్నించుకోవాలి. సమాజం మనకు అందించిన మంచిని, సౌకర్యాలను గుర్తించి మనం తిరిగి సమాజానికి ఏమైనా చేయాలనే ప్రణాళిక రూపొందించాలి. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్న యువత శని, ఆదివారాల్లో సమీపంలో ఉండే గ్రామాలకు వెళ్లి వ్యవసాయదారులకు సేవలు అందిస్తున్నారు. ఇటువంటి ఉదంతాలను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక స్పృహ ప్రదర్శించాలి.



ఆర్థిక ప్రణాళికా అవసరమే

మనిషి ఒత్తిడికి గురికావడానికి, ఇతర అన్ని రకాల సమస్యలకు ఆర్థిక ప్రణాళికలో లోపాలే కారణం. ఏడాదిలో సంపాదించే ఆదాయం, ఖర్చులు, కుటుంబ అవసరాలను, విద్యా, ఆరోగ్య ఖర్చులను ముందుగానే ఆలోచనలు చేసి సరైన బడ్జెట్‌ను నిర్ణయించుకోవాలి. దీనివల్ల ఏడాదంతా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లవచ్చు. దీంతోపాటు నూతన సంవత్సరమంతా మరింత ఆదాయం పొందే మార్గాలను, చేయాల్సిన ప్రయత్నాలను గుర్తించాలి.

ఒత్తిడిని జయించాలి...



ఆధునిక ప్రపంచంలో ప్రతి వ్యక్తి తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నాడు. ఒత్తిడిని జయించలేక లేనిపోని సమస్యలను కొని తెచ్చుకుంటున్నాడు. ముం దుగా దీనిని జయించేందుకు సరైన ప్రణాళిక తయారు చేసుకుంటే సులభంగా దీనిని అధిగమించవచ్చు. సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ సేపు గడిపేస్తూ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా చేయాల్సిన పనులను సకాలంలో పూర్తిచేసుకుంటే చాలా వరకు ఒత్తిడిని జయించవచ్చు. సంగీతం వినడం, మంచి స్నేహితులతో మాట్లాడడం, హాస్య సన్నివేశాలు చూడడం, మంచి పుస్తకాలు చదవడం వంటివి చేయాలి.



నిన్ను నీవు మెరుగు పరుచుకో...



ప్రతి ఒక్కరికీ బలమూ, బలహీనత ఉంటుంది. ం. రెండింటిని గుర్తించడం అతి ముఖ్యం. బలాల కంటే ముందుగా బలహీనతలను గుర్తించి వాటిని అధిగమించడంపై దృష్టి సారించాలి. స్వయంగా పరిష్కార మార్గాలు తెలియనప్పుడు స్నేహితులు, కుటుంబసభ్యులు, గురువుల సహకారంతో వాటిని అధిగమించాలి. దీంతో వ్యక్తిగత జీవితంలోని ప్రతికూల అంశాలు తొలగిపోయి అనుకూల అంశాలు మెరుగు పడుతాయి. అప్పుడు అన్నింటా విజయాలే స్వాగతం పలుకుతుంటాయి.



సరదాగా విహార యాత్రలు



జీవితం యాంత్రికం కాకుడదు. దానివల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. రోజువారీ ఒత్తిడితో తలెత్తిన అశాంతిని దూరం చేసుకునేందుకు విహార యాత్రలు ఎంతో దోహద పడుతాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి కొత్త కొత్త ప్రదేశాల్లో పర్యటించడం వల్ల మనసుకు ఉల్లాసంగా ఉండి, సరికొత్త ఉత్తేజం వస్తుంది.

రీ యూజ్... రీసైకిల్...



ఏదైనా వస్తువును వాడి పారేయడం అందరికి అలవాటు. అయితే అనేక వస్తువులను ఇతర రూపాల్లోకి మార్చి వినయోగించుకోవచ్చనే అంశాన్ని మరిచిపోతుంటాం. ఉదాహరణకు మన ఇంట్లో పోగయ్యే చెత్తను ఎరువుగా, వర్షపు నీటిని జలవనరుగా, కూరగాయల వ్యర్థాలతో వంట గ్యాస్‌లాంటి ఇన్నోవేటివ్ ఐడియాలకు స్థానం కల్పించవచ్చు.

పర్యావరణ పరిరక్షణ...

నేడు ప్రపంచాన్ని కుదిపేస్తున్న అంశం గ్లోబల్ వార్మింగ్. పర్యవరణాన్ని అశ్రద్ధ చేయడం వల్ల తీవ్ర అనర్థాలకు కారణమవుతున్నాం. కొత్త కొత్త రోగాలతో జీవితాన్ని నరక ప్రాయంగా మలుచుకుంటున్నాం. దాన్ని అధిగమించాలంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిందే. మొక్కలు నాటడం. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటు తదితర కార్యక్రమాల్లో ఉత్సాహంగా భాగస్వామ్యం కావాలి.

వృత్తికి న్యాయం చేయాలి

ఎదో ఒక ఉద్యోగం చేస్తూ జీవితాన్ని నెట్టుకొద్దామనే ఆస్కారం ఇవ్వద్దు. చేసే ఉద్యోగం సంతృప్తిని ఇవ్వగలగాలి. అలాంటప్పుడే ఆ ఉద్యోగానికి సంపూర్ణంగా న్యాయం చేయగలం. మనసుకు నచ్చని ఉద్యోగం చేస్తూ జీవితంలో రాణించలేం. అందుకే వీలైనంత మేర మన మనస్తత్వానికి తగిన వృత్తిని ఎంచుకోవాలి. ఒకవేళ కోరుకున్న ఉద్యోగం లభించనప్పుడు చేస్తున్న పనినే ఇష్టంగా మలుచుకునే ప్రయత్నం చేయాలి. అలాంటప్పుడే విజయం సాధ్యమవుతుంది.





కుటుంబాలతో గడపడానికి సమయం

చాలా మందికి దైనందిన జీవితం రోజురోజుకు యంత్రికంగా మారింది. పిల్లలను కూడా దూరంగా ఉంచాల్సిన పరిస్థితులు చాలాచోట్ల కనిపిస్తున్నాయి. దీనివల్లే మానవ సంబంధాలు కూడా రోజురోజుకు తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో కుటుంబంతో ఆనందంగా గడపడానికి కొంత సమయం కేటాయించాల్సిన అవసరం ఉంది. దీనివల్ల వ్యక్తిగతంగా కొంత ఒత్తిడి నుంచి దూరం కావడంతో పాటు కుటుంబానికి కూడా ఆనందాన్ని అందించిన వారవుతాం.

వెల్‌కమ్..!

- జీవన శైలిని మార్చేయనున్న టెక్నాలజీ
- ఈ ఏడాది మరింత సుఖమయం

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ :

సాంకేతికత కాలంతోపాటే కొత్త పుంతలు తొక్కుతున్నది. కొత్తకొత్త ఆవిష్కరణలు మార్కెట్‌ని శాసిస్తుంటే మన జీవన శైలి ఇందుకు తగినట్లుగానే మారిపోతున్నది. డిజిటలైజేషన్‌తో సౌలభ్యమేకాదు వేగం, చౌకగా పనులు పూర్తవుతున్నాయి. ఆ కోవలోనే ఈ ఏడాది కూడా వినూత్నమైన సేవలు మనల్ని మరింతగా ప్రభావితం చేయబోతున్నాయి. సేవల్లో వేగం, మన్నిక, వ్యయంలో చౌకను ఆశించే వినియోగదారుల కోసం టెక్నాలజీ మరికొన్ని మార్పులు తీసుకొస్తున్నది. మన జీవన శైలిని మార్చబోతున్నది.

డ్రోన్లతో సేద్యం



ఫాం హౌస్‌లు, గార్డెన్, రూఫ్‌టాప్ గార్డెన్‌లో పెంచుకునే మొక్కలు, తీగలకు సోకే తెగుళ్లను అరికట్టేందుకు పురుగు మందులు పిచికారి చేయడం చాలా కష్టం. ఈ కష్టాలను తీర్చేందుకు డ్రోన్లు రెక్కలుకట్టుకుని వస్తున్నాయి. అమెరికా, చైనా దేశాలు ఇప్పటికే ఈ డ్రోన్లను వినియోగిస్తున్నాయి. మన దేశానికి చెందిన ఓ ప్రముఖ పారిశ్రామిక సంస్థ మన దేశంలో వీటిని ప్రవేశపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నది.

కంప్యూటర్లతో మార్కుల కుస్తీ



టోఫెల్, జీఆర్ఈ వంటి విదేశీ విద్యకు సంబంధించిన ప్రవేశ పరీక్షలే కాదు దేశీయ విద్యాసంస్థల ప్రవేశ పరీక్షలు, పోటీ పరీక్షలను ఆన్‌లైన్‌లో రాయాల్సిన అవసరం పెరుగుతున్నది. ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షల్లో రాణించాలంటే సబ్జెక్టు మీద పట్టుతో పాటు, కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్స్ రాసే అనుభవం కూడా సాధించాలి. పరీక్షా విధానంలో వస్తున్న మార్పులతో కోచింగ్ సెంటర్ల స్వరూపం మారుతుంది. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ సాఫ్ట్‌వేర్ ఆధారంగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం అధ్యాపకులు నేర్చుకోవాలి. విద్యార్థులు పరీక్షలో పాల్గొనడం నేర్చుకోవాల్సి ఉంటుంది. ఈ రెండు అవసరాల రీత్యా అన్ని రకాల కోచింగ్ సెంటర్లు అనుబంధంగా కంప్యూటర్ ల్యాబ్‌లతో నిర్వహిస్తారు.

ఇంటర్నెట్ థింగ్స్



వాషింగ్ మేషిన్ ఆఫ్ చేయడం, టీవీని ఆన్ చేయడం, వాక్యూమ్స్‌ని వినియోగించడం, ఎయిర్ ప్యూరిఫయర్స్, ఓవెన్, రిఫ్రిజిరేటర్లను అవసరాలకు తగినట్లు ఉపయోగించేందుకు లేవాలి, నడవాలి, కూర్చోవాలి. ఈ సమస్య లేకుండా హాయిగా కూర్చున్న చోటు నుంచే వీటన్నింటినీ ఆపరేట్ చేయొచ్చు. వై ఫై ద్వారా ఈ గృహోపకరణాలన్నింటనీ ఇంటర్నెట్‌కు అనుసంధానం చేసుకునేలా కొత్త ఉత్పత్తులు మార్కెట్లోకి అడుగుపెడుతున్నాయి. ఎక్కడ ఉన్నా వీటిని మనం నెట్ ఆధారంగా నియంత్రించవచ్చు.

డిజిటల్ సర్టిఫికెట్స్



నకిలీ సర్టిఫికెట్లతో మోసాలు అరికట్టేందుకు డిజిటల సర్టిఫికెట్ వినియోగం వస్తుంది. వివిధ విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఎడ్యుకేషన్ బోర్డులు మంజూరు చేసే సర్టిఫికెట్లన్నింటినీ ఒక కేంద్రీయ డేటాబేస్ సెంటర్ ద్వారా నిర్వహిస్తారు. వ్యక్తిగత సర్టిఫికెట్లన్నింటినీ ఆ విద్యాసంస్థల పేరు, ఏడాది, నెంబరు ఆధారంగా మీ అకౌంట్‌లో భద్రపరుచుకోవచ్చు. దరఖాస్తుకు వాటిని నేరుగా జత చేయవచ్చు. ఈ విధానం వల్ల వెరిఫికేషన్ భారం తప్పుతుంది. భారత ప్రభుత్వం ఇప్పటికే ఈ విధానం ప్రారంభించింది.

డిజిటల్ లాక్



దొంగతనాలు, మోసాలు పెరిగిపోతున్నాయని ఎంత ఖరీదైన తాళం వేసినా ఇల్లు గుల్లవుతూనే ఉంది. యజమానులే కాదు నేరస్తులూ అప్‌డేట్ అవుతున్నారు. ఇలాంటి నేరగాళ్ల నుంచి ఇంటిని, కార్యాలయాలను కాపాడుకునేందుకు డిజిటల్ లాక్ వినియోగమే ప్రత్యామ్నాయం. బీరువలను కూడా ఈ టెక్నాలజీతో నిర్వహించవచ్చు. బయోమెట్రిక్ టెక్నాలజీతో పనిచేసే డిజిటల్ లాకర్ యజమానిని గుర్తించి తలుపులు తెరిచినట్లే, ఇతరుల్ని గుర్తించి యజమానిని అలర్ట్ చేస్తుంది.

సోషల్ మీడియా కోసమే..



దేశంలోని 78 శాతం ఇంటర్నెట్ వినియోగదారులు ప్రాంతీయ భాషలోనే వీడియోలు చూసేందుకు ఇష్టపడుతున్నారు. అర్బన్ లైఫ్‌స్టైల్ ఆధారంగా ఇంతకాలం షార్ట్‌ఫిల్మ్స్ తీసినవాళ్లు గ్రామీణుల్ని దృష్టిలో ఉంచుకుని లఘు చిత్రాలు రూపొందించే అవకాశాలు పెరుగుతాయి. 4జీ సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో మైబైల్ డేటా వినియోగం పెరిగింది. ఐఏఎంఏఐ లెక్కల ప్రకారం దేశంలో 460 మిలియన్ల మంది చవకైన డేటా సేవలతో ఇంటర్నెట్‌ను వినియోగిస్తున్నారు. ఇంటర్నెట్ వినియోగదారుల్లో 52 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. గ్రామీణ ఇంటర్నెట్ వినియోగదారులు ఫోన్ సమాచారం కంటే సోషల్ మీడియా వినియోగించేందుకే డేటాను వినియోగిస్తున్నట్లు ఐఏఎంఏఐ అంచనా వేసింది.

కేక్‌ల తయారీలో మహిళా ఖైదీలు

- న్యూ ఇయర్ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జైళ్లకు సరఫరా
- 'మైనేషన్'లోనూ విక్రయాలు

సైదాబాద్/మాదన్నపేట :

పసందైన కేక్‌లను తయారు చేస్తున్నారు చంచల్‌గూడ మహిళా జైలు ఖైదీలు. నాణ్యత..రుచిగా ఉండడంతో కేక్‌లకు గిరాకీ బాగా ఉంటున్నది. ఇక న్యూయర్ సందర్భంగా జైళ్ల శాఖ డీజీ వీకే సింగ్ ఆదేశాల మేరకు 95 కేజీల కేక్‌లు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జైళ్లకు సరఫరా చేశారు. అలాగే చంచల్‌గూడ పెట్రోల్ పంప్, మహిళా ఖైదీల పెట్రోల్ పంపుల వద్ద ఉన్న మైనేషన్ కేంద్రాల వద్ద విక్రయానికి కేక్‌లను అందుబాటులో పెట్టారు. వీటిని అనేక మంది కొనుగోలు చేయడం విశేషం. మరో వైపు డీజీ వీకే సింగ్ మరో 50 కేజీల కేక్‌లను ఆర్డర్ ద్వారా ఇతరులకు విక్రయించారు. చంచల్‌గూడ మహిళా జైలు ఆవరణలో 2011లో సుమారు 10 లక్షల రూపాయల విలువైన ఆధునిక యంత్రాలతో బేకరీ యూనిట్‌ను నెలకొల్పారు. ఇందులో బ్రేడ్, బిస్కెట్, కేక్‌లను తయారు చేస్తుంటారు. ఆర్డర్ల ప్రకారం ప్రతి రోజూ వారికి అవసరమైన మేరకు నాణ్యమైన కేక్‌లు తయారు చేయడంతో ఊహించిన దాని కంటే ఆర్డర్లు పెరిగాయి. ఒక రోజు ముందుగా ఆర్డర్లు ఇచ్చిన వారికి నిర్ణీత సమయం కంటే ముందుగానే సిద్ధం చేసి అందజేస్తున్నారు. ఆర్డర్లన్నీ ఫోన్ ద్వారా స్వీకరించి వాటిని మార్కెటింగ్ చేస్తున్నారు.



మహా పరివర్తనానికి మహా స్పందన



జైలు అంటే నేరస్తులకు శిక్షించే కారాగారం ఒకటే కాదు...వారిలో మార్పు తీసుకొచ్చే సత్ప్రవర్తనాలయాలుగా మార్చేసింది తెలంగాణ ప్రభుత్వం. దీంతో ఖైదీలు తమ జీవితాలను ఉజ్వలంగా మార్చుకునే దిశగా ఆడుగులు వేస్తున్నారు. ఖైదీల జీవితాల్లో సత్ప్రవర్తన తీసుకువచ్చేందుకు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి వారిలో చైతన్యం కలిగిస్తూ, ఖైదీల్లో పశ్చాత్తాపంతో మార్పులు తీసుకొచ్చేందుకు జైళ్లశాఖ డీజీ వీకే సింగ్ మహా పరివర్తనం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడడంతో మహా స్పందన లభిస్తున్నది.

–బషీరాబేగం (చంచల్‌గూడ మహిళా జైలు సూపరింటెండెంట్)

స్వాగతం పలకండిలా..

- చిన్న అలవాటు..పెద్ద మార్పులు
- కాలాన్ని సద్వినియోగం చేసుకుంటేనే ముందడుగు

అంబర్‌పేట/చందానగర్ (నమస్తే తెలంగాణ)

''నీలో ఉన్న శక్తులను వెలికితీసి ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తే నీవు ఏదైనా సాధించవచ్చు..నీలో దాగి ఉన్న సరైన ప్రణాళికలే నిన్ను ముందుకు నడిపిస్తాయి''.

–స్వామి వివేకానంద.

జీవితం అంటే కాలం. కాలాన్ని వృథా చేసుకోవడం అంటే జీవితాన్ని వృథా చేసుకోవడమే.

–స్వామి దయానంద

ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 365 రోజులే ఉంటాయి. ఇది వృద్ధులకైనా, పిల్లలకైనా, యువతీ యువకులకైనా.., చివరకు పేద, ధనికుడికైనా ఈ రోజుల్లో ఎటువంటి తేడా ఉండదు. కొందరు ఈ రోజులను ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత వ్యక్తులుగా ఎదిగితే మరికొందరు కాలాన్ని వృథా చేసుకుంటారు. ప్రతి కొత్త సంవత్సరానికి ముందు ఏదో ఒక మంచి నిర్ణయంతో స్వాగతం చెప్పాలని చాలామంది అనుకుంటారు. దీనికి ముందుగా కొంత కసరత్తు కూడా చేస్తారు. నూతన సంవత్సరంలో అయినా పనికిరాని అలవాట్లకు స్వస్తి చెప్పి జీవితాన్ని నూతనంగా తీర్చిదిద్దుకోవాలని అన్ని వర్గాల వారూ తీర్మానాలు కూడా చేసుకుంటూ ఉంటారు. అయితే కొందరు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లి వారి ఆలోచనలను పూర్తిస్థాయిలో అమలు చేస్తే, మరికొందరు చిన్నపాటి ప్రయత్నం కూడా చేయకుండా విడిచిపెట్టేస్తారు. మరికొందరు కొత్త ఏడాదిలో మంచి ఆలోచనలతో ముందుకెళ్దామని అనుకున్నా ఏ విధంగా చేయాలో తెలియక మిన్నకుండిపోతుంటారు.

సాధ్యమైన లక్ష్యాల ఎంపిక...



నూతన సంవత్సరంలో మార్పు చెందాలని, ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆలోచనలు చేసే ముందు సాధ్యాసాధ్యాలను ముందుగా తెలుసుకోవాలి. ఈ నిర్ణయాలు కూడా సాధ్యమైనవిగా ఉన్నాయో? లేదో? కూడా పరిశీలించి లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి. వాటిని చేరుకునే వరకు చివర నిమిషం వరకు ప్రయత్నం చేయాలి.

శారీరక దృఢత్వం దిశగా..



మారుతున్న ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, శరీర వ్యాయామం లేకపోవడం వల్ల ప్రతి ఒక్కరిని స్థూలకాయం అనే సమస్య వెంటాడుతున్నది. దీనివల్ల చాలా అనారోగ్య సమస్యలు కూడా వస్తున్నాయి. దీనిపై నూతన సంవత్సరంలో సరైన ప్రణాళిక రూపొందించుకోవాలి. ప్రతి రోజు వ్యాయామం చేస్తూ శరీర బరువును తగ్గించుకోవడంతో పాటు మరింత ఆరోగ్యంతో పాటు చురుకుగా ఉండడానికి ఆలోచనలు చేయాలి.

భవిష్యత్తు ప్రణాళిక



చాలామంది యువత, యువకులు సరైన భవిష్యత్తు ప్రణాళిక లేకుండా ఏదో కోర్సులను చదివేస్తుంటారు. నచ్చిన పని చేస్తుంటారు. వీరు ఎటువంటి లక్ష్యాలను నిర్దేశించుకోకుండా గడిపేస్తుంటారు. ఈ విధంగా చేయడం వల్ల వీరికి అవకాశాలు తగ్గుతాయి. ఇలా కాకుండా ముందుగానే లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని అవసరమైన కోర్సుల్లో ప్రవేశం పొందుతూ జీవితంలో త్వరగా స్థిరపడడానికి అవకాశాలుంటాయి. నిర్ణయంలో చిన్నపాటి మార్పురావడం వల్ల వీరి జీవితంలో పెద్ద మార్పునకు దారితీస్తుంది.

దురలవాట్లకు దూరం..



మద్యం, పొగతాగడం వంటి దురలవాట్లు నేడు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఈ వ్యసనాల నుంచి దూరం కావాలని బలంగా నూతన సంవత్సరంలో నిర్ణయం తీసుకోవాలి. కొందరికి ఇటువంటి అలవాట్లు లేకపోయినా స్నేహితులు, వ్యసనపరుల ప్రోద్బలంతో వీటి బారినపడుతుంటారు. ఇటువంటి వారికి సాధ్యమైనంత దూరం వెళ్లాలి. మద్యం, సిగరెట్లును ప్రణాళిక ప్రకారం తగ్గించుకుంటూ చివరికి పూర్తిగా వీటి నుంచి దూరం చేసుకోవాలి. ఈ ఒక్క నిర్ణయం వల్ల వారి కుటుంబాల్లో ఎంతో ఆనందం వ్యక్తమవుతుంది. మద్యం తాగే బదులు వాటి స్థానంలో ఆరోగ్యకరమైన పానీయాలను తీసుకోవాలి.

సామాజిక బాధ్యత



సమాజం తనకు ఏం ఇవ్వలేదని ప్రతిరోజూ అనుకోకుండా, సమాజానికి మనం ఏమిచ్చాం అనేది కూడా ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ప్రశ్నించుకోవాలి. సమాజం మనకు అందించిన మంచిని, సౌకర్యాలను గుర్తించి మనం తిరిగి సమాజానికి ఏమైనా చేయాలనే ప్రణాళిక రూపొందించాలి. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్న యువత శని, ఆదివారాల్లో సమీపంలో ఉండే గ్రామాలకు వెళ్లి వ్యవసాయదారులకు సేవలు అందిస్తున్నారు. ఇటువంటి ఉదంతాలను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక స్పృహ ప్రదర్శించాలి.

ఆర్థిక ప్రణాళికా అవసరమే



మనిషి ఒత్తిడికి గురికావడానికి, ఇతర అన్ని రకాల సమస్యలకు ఆర్థిక ప్రణాళికలో లోపాలే కారణం. ఏడాదిలో సంపాదించే ఆదాయం, ఖర్చులు, కుటుంబ అవసరాలను, విద్యా, ఆరోగ్య ఖర్చులను ముందుగానే ఆలోచనలు చేసి సరైన బడ్జెట్‌ను నిర్ణయించుకోవాలి. దీనివల్ల ఏడాదంతా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లవచ్చు. దీంతోపాటు నూతన సంవత్సరమంతా మరింత ఆదాయం పొందే మార్గాలను, చేయాల్సిన ప్రయత్నాలను గుర్తించాలి.

ఒత్తిడిని జయించాలి...



ఆధునిక ప్రపంచంలో ప్రతి వ్యక్తి తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నాడు. ఒత్తిడిని జయించలేక లేనిపోని సమస్యలను కొని తెచ్చుకుంటున్నాడు. ముందుగా దీనిని జయించేందుకు సరైన ప్రణాళిక తయారు చేసుకుంటే సులభంగా దీనిని అధిగమించవచ్చు. సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ సేపు గడిపేస్తూ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా చేయాల్సిన పనులను సకాలంలో పూర్తిచేసుకుంటే చాలా వరకు ఒత్తిడిని జయించవచ్చు. సంగీతం వినడం, మంచి స్నేహితులతో మాట్లాడడం, హాస్య సన్నివేశాలు చూడడం, మంచి పుస్తకాలు చదవడం వంటివి చేయాలి.



నిన్ను నీవు మెరుగు పరుచుకో...



ప్రతి ఒక్కరికీ బలమూ, బలహీనత ఉంటుంది. ం. రెండింటిని గుర్తించడం అతి ముఖ్యం. బలాల కంటే ముందుగా బలహీనతలను గుర్తించి వాటిని అధిగమించడంపై దృష్టి సారించాలి. స్వయంగా పరిష్కార మార్గాలు తెలియనప్పుడు స్నేహితులు, కుటుంబసభ్యులు, గురువుల సహకారంతో వాటిని అధిగమించాలి. దీంతో వ్యక్తిగత జీవితంలోని ప్రతికూల అంశాలు తొలగిపోయి అనుకూల అంశాలు మెరుగు పడుతాయి. అప్పుడు అన్నింటా విజయాలే స్వాగతం పలుకుతుంటాయి.




సరదాగా విహార యాత్రలు



జీవితం యాంత్రికం కాకుడదు. దానివల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. రోజువారీ ఒత్తిడితో తలెత్తిన అశాంతిని దూరం చేసుకునేందుకు విహార యాత్రలు ఎంతో దోహద పడుతాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి కొత్త కొత్త ప్రదేశాల్లో పర్యటించడం వల్ల మనసుకు ఉల్లాసంగా ఉండి, సరికొత్త ఉత్తేజం వస్తుంది.

రీ యూజ్... రీసైకిల్...



ఏదైనా వస్తువును వాడి పారేయడం అందరికి అలవాటు. అయితే అనేక వస్తువులను ఇతర రూపాల్లోకి మార్చి వినయోగించుకోవచ్చనే అంశాన్ని మరిచిపోతుంటాం. ఉదాహరణకు మన ఇంట్లో పోగయ్యే చెత్తను ఎరువుగా, వర్షపు నీటిని జలవనరుగా, కూరగాయల వ్యర్థాలతో వంట గ్యాస్‌లాంటి ఇన్నోవేటివ్ ఐడియాలకు స్థానం కల్పించవచ్చు.

పర్యావరణ పరిరక్షణ...

నేడు ప్రపంచాన్ని కుదిపేస్తున్న అంశం గ్లోబల్ వార్మింగ్. పర్యవరణాన్ని అశ్రద్ధ చేయడం వల్ల తీవ్ర అనర్థాలకు కారణమవుతున్నాం. కొత్త కొత్త రోగాలతో జీవితాన్ని నరక ప్రాయంగా మలుచుకుంటున్నాం. దాన్ని అధిగమించాలంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిందే. మొక్కలు నాటడం. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటు తదితర కార్యక్రమాల్లో ఉత్సాహంగా భాగస్వామ్యం కావాలి.

వృత్తికి న్యాయం చేయాలి

ఎదో ఒక ఉద్యోగం చేస్తూ జీవితాన్ని నెట్టుకొద్దామనే ఆస్కారం ఇవ్వద్దు. చేసే ఉద్యోగం సంతృప్తిని ఇవ్వగలగాలి. అలాంటప్పుడే ఆ ఉద్యోగానికి సంపూర్ణంగా న్యాయం చేయగలం. మనసుకు నచ్చని ఉద్యోగం చేస్తూ జీవితంలో రాణించలేం. అందుకే వీలైనంత మేర మన మనస్తత్వానికి తగిన వృత్తిని ఎంచుకోవాలి. ఒకవేళ కోరుకున్న ఉద్యోగం లభించనప్పుడు చేస్తున్న పనినే ఇష్టంగా మలుచుకునే ప్రయత్నం చేయాలి. అలాంటప్పుడే విజయం సాధ్యమవుతుంది.





కుటుంబాలతో గడపడానికి సమయం

చాలా మందికి దైనందిన జీవితం రోజురోజుకు యంత్రికంగా మారింది. పిల్లలను కూడా దూరంగా ఉంచాల్సిన పరిస్థితులు చాలాచోట్ల కనిపిస్తున్నాయి. దీనివల్లే మానవ సంబంధాలు కూడా రోజురోజుకు తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో కుటుంబంతో ఆనందంగా గడపడానికి కొంత సమయం కేటాయించాల్సిన అవసరం ఉంది. దీనివల్ల వ్యక్తిగతంగా కొంత ఒత్తిడి నుంచి దూరం కావడంతో పాటు కుటుంబానికి కూడా ఆనందాన్ని అందించిన వారవుతాం.

వెల్‌కమ్..!

- జీవన శైలిని మార్చేయనున్న టెక్నాలజీ
- ఈ ఏడాది మరింత సుఖమయం

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ :

సాంకేతికత కాలంతోపాటే కొత్త పుంతలు తొక్కుతున్నది. కొత్తకొత్త ఆవిష్కరణలు మార్కెట్‌ని శాసిస్తుంటే మన జీవన శైలి ఇందుకు తగినట్లుగానే మారిపోతున్నది. డిజిటలైజేషన్‌తో సౌలభ్యమేకాదు వేగం, చౌకగా పనులు పూర్తవుతున్నాయి. ఆ కోవలోనే ఈ ఏడాది కూడా వినూత్నమైన సేవలు మనల్ని మరింతగా ప్రభావితం చేయబోతున్నాయి. సేవల్లో వేగం, మన్నిక, వ్యయంలో చౌకను ఆశించే వినియోగదారుల కోసం టెక్నాలజీ మరికొన్ని మార్పులు తీసుకొస్తున్నది. మన జీవన శైలిని మార్చబోతున్నది.

డ్రోన్లతో సేద్యం



ఫాం హౌస్‌లు, గార్డెన్, రూఫ్‌టాప్ గార్డెన్‌లో పెంచుకునే మొక్కలు, తీగలకు సోకే తెగుళ్లను అరికట్టేందుకు పురుగు మందులు పిచికారి చేయడం చాలా కష్టం. ఈ కష్టాలను తీర్చేందుకు డ్రోన్లు రెక్కలుకట్టుకుని వస్తున్నాయి. అమెరికా, చైనా దేశాలు ఇప్పటికే ఈ డ్రోన్లను వినియోగిస్తున్నాయి. మన దేశానికి చెందిన ఓ ప్రముఖ పారిశ్రామిక సంస్థ మన దేశంలో వీటిని ప్రవేశపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నది.

కంప్యూటర్లతో మార్కుల కుస్తీ




టోఫెల్, జీఆర్ఈ వంటి విదేశీ విద్యకు సంబంధించిన ప్రవేశ పరీక్షలే కాదు దేశీయ విద్యాసంస్థల ప్రవేశ పరీక్షలు, పోటీ పరీక్షలను ఆన్‌లైన్‌లో రాయాల్సిన అవసరం పెరుగుతున్నది. ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షల్లో రాణించాలంటే సబ్జెక్టు మీద పట్టుతో పాటు, కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్స్ రాసే అనుభవం కూడా సాధించాలి. పరీక్షా విధానంలో వస్తున్న మార్పులతో కోచింగ్ సెంటర్ల స్వరూపం మారుతుంది. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ సాఫ్ట్‌వేర్ ఆధారంగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం అధ్యాపకులు నేర్చుకోవాలి. విద్యార్థులు పరీక్షలో పాల్గొనడం నేర్చుకోవాల్సి ఉంటుంది. ఈ రెండు అవసరాల రీత్యా అన్ని రకాల కోచింగ్ సెంటర్లు అనుబంధంగా కంప్యూటర్ ల్యాబ్‌లతో నిర్వహిస్తారు.

ఇంటర్నెట్ థింగ్స్



వాషింగ్ మేషిన్ ఆఫ్ చేయడం, టీవీని ఆన్ చేయడం, వాక్యుమ్స్‌ని వినియోగించడం, ఎయిర్ ప్యూరిఫయర్స్, ఓవెన్, రిఫ్రిజిరేటర్లను అవసరాలకు తగినట్లు ఉపయోగించేందుకు లేవాలి, నడవాలి, కూర్చోవాలి. ఈ సమస్య లేకుండా హాయిగా కూర్చున్న చోటు నుంచే వీటన్నింటినీ ఆపరేట్ చేయొచ్చు. వై ఫై ద్వారా ఈ గృహోపకరణాలన్నింటనీ ఇంటర్నెట్‌కు అనుసంధానం చేసుకునేలా కొత్త ఉత్పత్తులు మార్కెట్లోకి అడుగుపెడుతున్నాయి. ఎక్కడ ఉన్నా వీటిని మనం నెట్ ఆధారంగా నియంత్రించవచ్చు.

డిజిటల్ సర్టిఫికెట్స్



నకిలీ సర్టిఫికెట్లతో మోసాలు అరికట్టేందుకు డిజిటల సర్టిఫికెట్ వినియోగం వస్తుంది. వివిధ విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఎడ్యుకేషన్ బోర్డులు మంజూరు చేసే సర్టిఫికెట్లన్నింటినీ ఒక కేంద్రీయ డేటాబేస్ సెంటర్ ద్వారా నిర్వహిస్తారు. వ్యక్తిగత సర్టిఫికెట్లన్నింటినీ ఆ విద్యాసంస్థల పేరు, ఏడాది, నెంబరు ఆధారంగా మీ అకౌంట్‌లో భద్రపరుచుకోవచ్చు. దరఖాస్తుకు వాటిని నేరుగా జత చేయవచ్చు. ఈ విధానం వల్ల వెరిఫికేషన్ భారం తప్పుతుంది. భారత ప్రభుత్వం ఇప్పటికే ఈ విధానం ప్రారంభించింది.

డిజిటల్ లాక్



దొంగతనాలు, మోసాలు పెరిగిపోతున్నాయని ఎంత ఖరీదైన తాళం వేసినా ఇల్లు గుల్లవుతూనే ఉంది. యజమానులే కాదు నేరస్తులూ అప్‌డేట్ అవుతున్నారు. ఇలాంటి నేరగాళ్ల నుంచి ఇంటిని, కార్యాలయాలను కాపాడుకునేందుకు డిజిటల్ లాక్ వినియోగమే ప్రత్యామ్నాయం. బీరువలను కూడా ఈ టెక్నాలజీతో నిర్వహించవచ్చు. బయోమెట్రిక్ టెక్నాలజీతో పనిచేసే డిజిటల్ లాకర్ యజమానిని గుర్తించి తలుపులు తెరిచినట్లే, ఇతరుల్ని గుర్తించి యజమానిని అలర్ట్ చేస్తుంది.

సోషల్ మీడియా కోసమే..



దేశంలోని 78 శాతం ఇంటర్నెట్ వినియోగదారులు ప్రాంతీయ భాషలోనే వీడియోలు చూసేందుకు ఇష్టపడుతున్నారు. అర్బన్ లైఫ్‌స్టైల్ ఆధారంగా ఇంతకాలం షార్ట్‌ఫిల్మ్స్ తీసినవాళ్లు గ్రామీణుల్ని దృష్టిలో ఉంచుకుని లఘు చిత్రాలు రూపొందించే అవకాశాలు పెరుగుతాయి. 4జీ సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో మైబైల్ డేటా వినియోగం పెరిగింది. ఐఏఎంఏఐ లెక్కల ప్రకారం దేశంలో 460 మిలియన్ల మంది చవకైన డేటా సేవలతో ఇంటర్నెట్‌ను వినియోగిస్తున్నారు. ఇంటర్నెట్ వినియోగదారుల్లో 52 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. గ్రామీణ ఇంటర్నెట్ వినియోగదారులు ఫోన్ సమాచారం కంటే సోషల్ మీడియా వినియోగించేందుకే డేటాను వినియోగిస్తున్నట్లు ఐఏఎంఏఐ అంచనా వేసింది.

కేక్‌ల తయారీలో మహిళా ఖైదీలు

- న్యూ ఇయర్ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జైళ్లకు సరఫరా
- 'మైనేషన్'లోనూ విక్రయాలు

సైదాబాద్/మాదన్నపేట :

పసందైన కేక్‌లను తయారు చేస్తున్నారు చంచల్‌గూడ మహిళా జైలు ఖైదీలు. నాణ్యత..రుచిగా ఉండడంతో కేక్‌లకు గిరాకీ బాగా ఉంటున్నది. ఇక న్యూయర్ సందర్భంగా జైళ్ల శాఖ డీజీ వీకే సింగ్ ఆదేశాల మేరకు 95 కేజీల కేక్‌లు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జైళ్లకు సరఫరా చేశారు. అలాగే చంచల్‌గూడ పెట్రోల్ పంప్, మహిళా ఖైదీల పెట్రోల్ పంపుల వద్ద ఉన్న మైనేషన్ కేంద్రాల వద్ద విక్రయానికి కేక్‌లను అందుబాటులో పెట్టారు. వీటిని అనేక మంది కొనుగోలు చేయడం విశేషం. మరో వైపు డీజీ వీకే సింగ్ మరో 50 కేజీల కేక్‌లను ఆర్డర్ ద్వారా ఇతరులకు విక్రయించారు. చంచల్‌గూడ మహిళా జైలు ఆవరణలో 2011లో సుమారు 10 లక్షల రూపాయల విలువైన ఆధునిక యంత్రాలతో బేకరీ యూనిట్‌ను నెలకొల్పారు. ఇందులో బ్రేడ్, బిస్కెట్, కేక్‌లను తయారు చేస్తుంటారు. ఆర్డర్ల ప్రకారం ప్రతి రోజూ వారికి అవసరమైన మేరకు నాణ్యమైన కేక్‌లు తయారు చేయడంతో ఊహించిన దాని కంటే ఆర్డర్లు పెరిగాయి. ఒక రోజు ముందుగా ఆర్డర్లు ఇచ్చిన వారికి నిర్ణీత సమయం కంటే ముందుగానే సిద్ధం చేసి అందజేస్తున్నారు. ఆర్డర్లన్నీ ఫోన్ ద్వారా స్వీకరించి వాటిని మార్కెటింగ్ చేస్తున్నారు.



మహా పరివర్తనానికి మహా స్పందన



జైలు అంటే నేరస్తులకు శిక్షించే కారాగారం ఒకటే కాదు...వారిలో మార్పు తీసుకొచ్చే సత్ప్రవర్తనాలయాలుగా మార్చేసింది తెలంగాణ ప్రభుత్వం. దీంతో ఖైదీలు తమ జీవితాలను ఉజ్వలంగా మార్చుకునే దిశగా ఆడుగులు వేస్తున్నారు. ఖైదీల జీవితాల్లో సత్ప్రవర్తన తీసుకువచ్చేందుకు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి వారిలో చైతన్యం కలిగిస్తూ, ఖైదీల్లో పశ్చాత్తాపంతో మార్పులు తీసుకొచ్చేందుకు జైళ్లశాఖ డీజీ వీకే సింగ్ మహా పరివర్తనం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడడంతో మహా స్పందన లభిస్తున్నది.

–బషీరాబేగం (చంచల్‌గూడ మహిళా జైలు సూపరింటెండెంట్)

'నూతన' జోష్

❖ బేకరీ దుకాణాల్లో విభిన్న ఆకృతుల కేకులు
❖ మద్యం దుకాణాలు, మాంసపు దుకాణాల వద్ద క్యూ

ఆమనగల్లు, నమస్తేతెలంగాణ: ఒకప్పుడు నూతన సంవ్సతర సంబురాలు పట్టణాలకే పరిమితమయ్యేవి. కాస్తా డబ్బున్న వారు విద్యావంతులు మాత్రమే నయా వేడుకలను జరుపుకునే వారు. ప్రస్తుతం ట్రెండ్ మారింది మధ్యతరగతి ప్రజలు కూడా నయాసాల్ జోష్‌లో మును గుతున్నారు. ప్రస్తుతం పల్లెలకు కూడా ఈ సంబురాలు విస్తరించాయి. ఉత్సవాలు జరుపుకునేందుకు ఎంత ఖర్చు పెట్టేందుకైనా ముందుకు వస్తున్నారు. ఆర్థికంగా ఉన్నా.. లేకున్నా తమ స్థోమతకు తగ్గట్లుగా నయా వేడుకలు జరుపుకొనేందుకు సిద్ధమవుతున్నారు. కొత్త సంవత్సర వేడుకలకు ఆమనగల్లు పట్టణంలో మద్యం, మాంసపు దుకాణాలు కొనుగోలు దారులతో కిటకిటలాడాయి. ఎక్కడ మద్యం, చికేన్, మటన్, చేపల దుకాణాలు బీజీబీజీగా కనపడ్డాయి. అంతేకాకుండా డిసెంబర్ 31 వేడుకలు ఆదివారం కావడంతో ఉదయం నుంచే నయా వేడుకలు ప్రారంభించారు. పాత ఏడాదికి గుడ్‌బై చెబుతూ కొత్త ఏడాదికి స్వాగతం చెప్పడాని అంతా ఉత్సాహం చూపారు. ఆమనగల్లు పట్టణంలో పలు దుకాణాల్లో విభిన్న రకాల కేకులు, కొత్త సంవత్సరం ఆహ్వానించేందుకు తమ ఇంటి ముందుర వేసే రంగు రంగుల ముగ్గుల కోసం మహిళలు రంగులు కోనుగోలు చేశారు. ఆమనగల్లు బ్లాక్ మండలాల ప్రజలు పాత ఏడాదికి విడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పారు. పట్టణ యువతతో పాటుగా గ్రామీణ ప్రజలు ప్రస్తుతం ట్రెండ్‌ను ఫాలో అయ్యారు. నయా వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆమనగల్లు సీఐ రవీంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఆయా మండలాల్లో పోలీసులు ప్రత్యేక గస్తీ కార్యక్రమాలు చేపట్టారు.



ఆమనగల్లు పట్టణంలో రంగులను కొనుగోలు చేస్తున్న ప్రజలు



చికెన్ దుకాణంలో..

కిక్కిరిసిన బేకరీలు



మాడ్గుల: 2017 సంవత్సరానికి గుడ్‌బై చెప్పి 2018 సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు ప్రజలు విందులు వినోదాలతో ఆదివారం సరాదాగా గడిపారు. కొత్త సంవత్సరానికి ఆహ్వానం చెప్పేందుకు కేకులను కొనుగోలు చేయడానికి వచ్చిన జనంతో మాడ్గులలో ఉన్న బేకరీ షాపు కిక్కిరిసింది. గ్రామాల్లో డీజేలకు అనుమతులు లేకపోవడంతో చిన్న చిన్న మైకు సెట్లను పెట్టుకొని కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించారు. 2017 వీడ్కోలు సందర్భంగా గ్రామాల్లో కొత్త సంత్సరం జోష్ విషాదం నింపకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.

స్వరాష్ట్రంలో విద్యుత్ కష్టాలు దూరం

- సింగిల్‌విండో చైర్మన్ దశరథ్‌నాయక్



అన్మాస్‌పల్లిలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

కడ్తాల్: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాతే గృహాలతోపాటు, వ్యవసాయానికి కరెంట్ కష్టాలు దూరమయయ్యాని సింగిల్‌విండో చైర్మన్ దశరథ్‌నాయక్ అన్నారు. కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను ఆదివారం టీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడితే తెలంగాణకు కరెంట్ రాక పూర్తిగా అంధకారం అవుతుందని చెప్పిన సీమాంధ్ర నాయకుల మాటలను పటాపంచాలు చేస్తూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో రాష్ట్రంలోని గృహాలకు, పరిశ్రమలకు 24 గంటల కరెంట్‌ను అందుతుందని తెలిపారు. అలాగే నేటి నుంచి వ్యవసాయానికి 24 గంటలు అందజేయనున్నారని పేర్కొన్నారు. గతంలో కరెంట్ ఎప్పుడు వచ్చేదో.. పోయేదో అనే అయోమయ పరిస్థితుల్లో ప్రజలు ఉండేవారని, కానీ సీఎం కేసీఆర్ కృషితో నిరంతరాయంగా కరెంట్‌ను అందిస్తున్నారని చెప్పారు. అన్మాస్‌పల్లి నూతన సబ్‌స్టేషన్ పనులు పూర్తయయ్యాని, త్వరలోనే రాష్ట్ర మంత్రులచే ప్రారంభిస్తామని నాయకులు వివరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు హన్మానాయక్, భాస్కర్‌రెడ్డి, పరమేశ్, లాయక్‌అలీ, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జహంగీర్‌అలీ, మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు నర్సింహ, భిక్షపతి, కృష్ణ, వెంకటేశ్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ సమాజ సేవలో పాల్గొనాలి

కడ్తాల్: ప్రతిఒక్కరూ సమాజసేవలో పాల్గొనాలని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్, మండల సత్యసాయి భజనామండలి అధ్యక్షుడు చెన్నకిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సత్యసాయి భజనామండలి సభ్యులు, గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా చెన్నకిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం భజనామండలి సభ్యులు 15 మంది పారిశుధ్య కార్మికులతోపాటు, ఐదుగురు మహిళలకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్లప్ప, రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, జయేందర్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటెలిజెన్స్ సీఐగా కడ్తాల్ ఎస్‌హెచ్‌ఓ

- శ్రీకాంత్‌ను సన్మానించిన పోలీసులు



శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న సీఐ రవీంద్రప్రసాద్, ఎస్ఐలు

కడ్తాల్: రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన పోలీసుల ఉద్యోగోన్నతుల్లో కడ్తాల్ ఎస్‌హెచ్‌ఓ గవ్వల శ్రీకాంత్‌గౌడ్‌కు ప్రమోషన్ లభించిది. కడ్తాల్ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్, ఇంటెలిజెన్స్ సీఐగా పదోన్నతి పొంది హైదరాబాద్‌కు వెళ్లారు. నూతన మండలంగా ఏర్పాటైన కడ్తాల్‌కు మొదటి ఎస్‌హెచ్‌ఓగా వచ్చిన శ్రీకాంత్‌గౌడ్.. సంవత్సరంపాటు విధులు నిర్వహించి మండలంలో మంచి పేరు తెచ్చుకున్నారు. గడిచిన సంవత్సర కాలంలో మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు జరగకుండా శ్రీకాంత్‌గౌడ్ అంకితభావంతో పనిచేసి శాంతిభద్రతలను కాపాడడంలో విశేష కృషి చేశారు. ఫ్రెండ్లీ పోలీస్‌తో ప్రజలకు చేరువైన ఆయన, మండలంలోని ప్రజలతోపాటు నాయకుల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా ఆమనగల్లు సీఐ రవీంద్రప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీకాంత్‌గౌడ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐలు సుందరయ్య, సురేశ్‌యాదవ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కడ్తాల్‌లో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

- 10 మందిపై కేసు నమోదు



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్‌హెచ్‌ఓ సుందరయ్య

కడ్తాల్: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌ఓ సుందరయ్య అన్నారు. ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్, టోల్‌ప్లాజాల వద్ద వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 10 మందిపై కేసులు నమోదు చేశామని ఆయన చెప్పారు. నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసారిగా హెల్మెట్లు, సీట్‌బెల్టు పెట్టుకోవాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని... అందుకే పట్టణంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సీతారాంరెడ్డి, పోలీస్ సిబ్బంది ఉమేశ్, దశరథం, నర్సింహారావు, శాంసన్, ఆంజనేయులు, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల ప్రాంగణం లేక ఇక్కట్లు

మాడ్గుల: గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణికులకు ప్రాంగణాలను నిర్మించకపోవడంతో వానకు తడుస్తూ.., చలిలో వణుకుతూ.. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని ఇర్విన్, కలకొండ, బ్రాహ్మణపల్లి, కొల్కలపల్లి, నర్సాయపల్లి, అవురుపల్లి, నల్లవారిపల్లి, అన్నెబోయణపల్లి, నాగిళ్ల, గుడితండా, దొడ్లపహాడ్ గ్రామాల్లో ప్రయాణికుల ప్రాంగణాలు లేక ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామాల్లో ప్రాంగణాలను నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



ఇర్విన్‌లో ప్రయాణికుల ప్రాంగణం లేక చెట్టు కింద బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

నూతన సంవత్సర శుభాకాంక్షలు

LAND FOR SALE
హైదరాబాద్ నుండి నాగ్‌పూర్ హైవేకు 40 నుండి 60 KMల దూరంలో 5, 10, 15, 20, 25, 60 ఎకరాలు. వ్యవసాయం, ఫామ్‌హౌజ్, ఇండస్ట్రియల్ వెంచర్స్‌కు అనుకూలమైన భూములు అమ్మకమునకు కలవు.
నూతన సంవత్సర శుభాకాంక్షలు
సంప్రదించండి: చెలికుపల్లి అశోక్ రెడ్డి
Ph: 9652535757 9618012936

★స్పాట్ జాయినింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పార్ట్ టైం & ఫుల్ టైం అద్భుతమైన అవకాశం ఉపయోగించుకోండి. M/F Age: 20years + Ph: 8333862650/ 7013754623
NT: 192200

★అంజని వాటర్ ప్రూఫింగ్ బాత్ రూమ్స్, సైడ్‌వాల్స్, ట్యాంక్స్, వాటర్ రూఫ్స్, స్లాబ్స్, సంప్స్ ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 8074400114.
NT: 192199

★1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's Pipe Cleaner వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాప్‌లలో లభించును. ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972
NT: 195319

★యాదాద్రిలో 699 రూ||కే చ||గ|| (ఫిక్స్) 300/500 గ|| ఫ్యాంల్యాండ్స్ (ఫ్రీ రిజి|| + 10సం|| ఫ్రీ ప్లాంటేషన్) మోత్కూర్ రోడ్, WGL హైవే, క్లి|| టై||. Ph: 9000744158/ 9000202540
NT: 195319

★Home Q. in Best Property Site. Our Client Plots. Yadagirigutta & Shamshabad EMI 4500/- our Another Site Ads Q. in Buy/Sale anywhere, Happy new year. Ph: 7989849154
NT: 195319

★యాదగిరిగుట్ట సైదాపురం YTDA Layout "V.B.Gardens" తక్కువ ధరలో స్థలాలు R.P. ఎస్టేట్స్ Ph: 8179910567/ 9000181116
NT: 195319

★తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట దగ్గర్లో Hyd-Wgl హైవే ఫేసింగ్‌లో కమర్షియల్ & రెసిడెన్షియల్ అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. స్పా|| రి|| లిమిటెడ్ ప్లాట్స్. Cont: 7995593196, 9949388681
NT: 195319

★SGV గ్రూపు ఆఫ్ కం||ల్లో పర్మినెంట్/టెంపరరీగా పనిచేయుటకు A|| సూ|| వై||, హెల్పర్స్, కం|| ఆపరేటర్స్, టెలికాలర్స్ (M/F) కావలెను. జీ|| 13-17K, రూం+మీల్స్ ఫ్రీ. Q: 7th- డిగ్రీ వ: 18-40 సం||. Ph: 7386391353
NT: 195319

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రో|| మాన్పించవచ్చు. సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవు etc కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లినిక్. Ph: 9121331666.
NT: 195319

★ఇబ్రహీంపట్నం "HMDA అప్రూవ్డ్ PLOTS" ORR రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గరలో "Dream City-2" అతి తక్కువ ధరకే "EMI"లో కలవు. 70%లోన్ సౌకర్యం. Ph: 8522011414/ 8328344329.
NT: 194285

★జనగాం సిటీలో 1000 చ||గ||ల ప్లాటు 15 లక్షలకే అమ్మకం. చుట్టూ ఫెన్సింగ్‌వేసి ఇవ్వబడును మరియు మా సంస్థలో స్లీపింగ్ పార్ట్‌నర్‌గా పెట్టుబడులు పెట్టి అధికలాభం పొందవచ్చును. సంప్ర||. Ph: 9133391545/ 7729022999.
NT: 194285

BHASHYAM DEVELOPERS PVT.LTD.
కొల్లూరు Open ప్లాట్స్ & VILLAS
• Ozone County L.P.No.34, HMDA Approved
• 24x7
MMTS
9849588299

★Wanted Marketing Executives for General Insurance Broking Company in Telangana All Districts. Send your Resume to Voloinsurance@gmail.com or Cont: 9391612333/9440280660.
NT: 195155

★న్యూ సిటీ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు న్యూ సిటీ షాద్‌నగర్ యందు ప్లాట్లు కొనండి. గ|| 2000/- లకు మాత్రమే, పర్ఫెక్ట్ వాస్తు అన్ని సౌకర్యములతో లేఅవుట్లు కలవు. Ph: 9963028612
NT: 195121

★నూతన సంవత్సర శుభాకాంక్షలతో... Dr.BRV రాజేంద్రన్ బొప్పాన్, సీనియర్ ఫిజియోథెరపిస్ట్, JEG ఫిజియో హోం సర్వీస్, DSNR, Hyd. Since 2001. Ph: 9848569337
NT: 195121

★మీ ఇంట్లోనే డిజిటల్ క్లాస్ రూమ్, CBSE, ICSE, STATE సిలబస్ LKG to 10th క్లాస్ & ఇంటర్మీడియట్, కేవలం రూ. 1000/- మాత్రమే హోం ట్యూషన్. DSNR, Hyd. Ph: 9848569337
NT: 195121

★మీన్స్ ఛారిటబుల్ ఓల్డేజ్ హోమ్స్, నూతన సంవత్సర శుభాకాంక్షలు. Ph: 9346029991
NT: 189824

★బంగారం విడిపించబడును. బ్యాంకుల్లో, మార్వాడి షాపుల్లో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి కొనబడును. Ph: 9618741767
NT: 189824

★స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్ P/F 250-500, కంపెనీల్లో హెల్పర్స్, సె||గార్డ్స్ M/F కావలెను. Ph: 8639619035/ 7659892230
NT: 189824

★బ్యాంకులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. Ph: 7675065399
NT: 189824

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th to 10th, ITI, ఇంటర్, S: 18K TO 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరంలేదు. Ph: 9502428163/ 7793973822
NT: 189824

★నాగోల్ మెట్రోస్టేషన్, బండ్లగూడ దగ్గరలో 4 లైన్స్ మెయిన్‌రోడ్ , గేటెడ్ కమ్యూనిటీ, డీలక్స్, INDP హౌసెస్ 85% బ్యాంక్ లోన్. సంప్ర: Ph: 7672010980/ 9502364183
NT: 194981

WANTED DEVELOPMENT SITES
అపార్ట్‌మెంటులు, ఇండ్లు కన్‌స్ట్రక్షన్ చేయబడును.
SLN REALTORS AND DEVELOPERS
Proprietor: CHANDU
Ph: 90147 46056, 79816 16367

JB'S SERENE CITY
hmda
540 Acres@Ibrahimpatnam
Near Adibatla, on Sagar Highway
LP. NO. 000045/LO/PLG/HMDA/2017
Lp. No. 000071/LO/PLG/HMDA/2017
Beside gurunanak Institutions
Approved Open Plots
WITH BANK LOANS
9392748241

★నూతన సంవత్సర శుభాకాంక్షలు: PVR సెక్యూరిటీ సర్వీసెస్ స్త్రీ/పు.లు జీ: 10 to 20 వేలు, హౌ|| కీపింగ్ -11వేలు. 8గం||లు - 12వేలు, Qly 0 to డిగ్రీ. Ph: 9989537007
NT: 194981

★హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్ మెట్, బాటసింగారం, జనచైతన్య, శ్రీ మిత్ర, గ్రీన్‌సిటీలో ప్లాట్లు కొనబడును. (నో Brokers). Ph: 7989080956/ 9666912111
NT: 194981

మార్కెటింగ్ సిబ్బంది కావలెను

★Hyd కేంద్రంగా ప్రారంభమైన డైరెక్ట్ మార్కెటింగ్ కంపెనీ కొరకు (FMCG, Textiles, Home Appliances & లక్షకు పైగా ప్రొడక్ట్స్) Team Leaders కావలెను. House Wives, LIC, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ Agents, జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం, స్వయంగా సంప్రదించండి. Ph : 9182642250. www.dipalisuperstores.com.
NT-194063

★ BB Nagar HMDA Open Plots, Opp: Side of NIMS Hospital, Bank Loans available, 1 Km from Rly Station, Cont: 9492909249/ 7893176622.
NT-194065

★కరీంనగర్-హైదరాబాద్ రాజీవ్ రహదారిలో వేగేశ్వరీ కాలేజ్ దగ్గర్లో 605 గ|| స్థలం కేవలం 8 లక్షలు మాత్రమే. Ph: 9908315760/ 7702510312.
NT-194064

★మధ్య తరగతి వారికి శుభవార్త: 36 నెలల సులభ వాయిదాల్లో ప్లాట్లు & ఇళ్ళు యాదాద్రి మున్సిపాలిటీకి, టెంపుల్, Govt. Projectsకి అతి దగ్గరలో ఉన్న మా టౌన్‌షిప్‌లో ప్లాటు కొనండి, ప్లాటుతో పాటు లక్షలు విలువ చేసే ఎర్ర చందనం చెట్లను ఫ్రీగా పొందండి, సంక్రాంతి ఆఫర్ ప్రతి బుకింగ్‌పై 2 గ్రా|| బంగారం ఫ్రీ & డ్రాలో Activa, Bike, 10గ్రాం, బంగారం పొందండి, ప్రతిరోజు ఫ్రీ విజిట్ & అనుభవం కలిగిన మార్కెటింగ్ మిత్రులు కావలెను. Ph: 9848948919.
NT-194063

PLOT FOR SALE
"నేటి పెట్టుబడి రేపటి బంగారు భవిష్యత్తుకి నిధి"
గజం 3000 EMI కలదు
శ్రీశైలం హైవే ఆమన్‌గల్ దగ్గర పెద్దాపూర్‌లో హైవే ఫేసింగ్‌కు ఆనుకొని DTCP అప్రూవ్డ్ & యాదగిరిగుట్ట పాత లక్ష్మీనరసింహ గుడికి దగ్గరలో లేఅవుట్‌లో ప్లాట్స్ కలవు. ప్లాట్‌తో పాటు మలబార్ మొక్కలు ఉచితంగా ఇవ్వబడును.
Cont : 8885731233 9948033142

YADADRI PLOTS
Surendrapuri -1KM
Yadadri Temple -2KM
Yadadri MMTS -1KM
WGL-H/W -0.5KM
Per Sq.Yd Rs.3999/-
99499 73873

★జై దుర్గా భవాని మ్యారేజ్ బ్యూరో. గంగపుత్ర, బెస్త, గూండ్ల, అగ్నికుల, క్షత్రియ మరియు 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వారికి దేశ, విదేశీ MBBS డాక్టర్స్ సంబంధాలు 10 రోజులలో కుదుర్చబడును. Ph: 9441274685, 9963706985.
NT-195084

★489/-కే గజం అతివేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం హైవేలో ఫార్మాసిటీ & రీజనల్ రింగ్ రోడ్డుకి దగ్గరలో 100 ఎ||, అన్ని డె||తో ఫామ్ ప్లాట్స్ కలవు. Ph: -7799864445, 8328435107.
NT-195084

★SC మాల, మాదిగ వివాహ సంబంధాలకై 4x6 సైజ్ ఫోటో & వివరాలను 7981782162 నెంబర్‌కు వాట్సాప్ చేయండి. వివరాలకు సంప్ర||
NT-195084

★త్రాగేవారికి తెలియకుండా మందు మాన్పించబడును. నత్తి, డిప్రెషన్, సెక్స్, ప్రేమ సమస్యలకు అద్భుత పరిష్కారం, చైల్డ్ సైకాలజీ కూడా. Ph: 9246377553.
NT-195084

★మీ ప్లాట్లపై రెంటు హైదరాబాద్ దగ్గరలో చౌటుప్పల్ చిట్యాల, భువనగిరి దగ్గరలో ప్లాటు కొని 10 సం|| రెంటు పొందండి. బుల్స్ ఫామింగ్ Pvt.Ltd. Ph: 9000919675.
NT-195445

★ప్లాటు ఫ్రీ KCR Jana Chit Fund Pvt. Ltd. కంపెనీలో రూ. 25000 చిట్టి నుండి 10 లక్షల చిట్టి వేసి 121 చ.గ. నుండి ఎకరా వరకు ఫ్రీగా పొందండి. రిజి|| డెవలప్‌మెంట్ చార్జెస్ అదనం, ఏజెంట్లు కావలెను. Ph: 9000919675.
NT-195445

★ఆదిబట్ల ORR, Nr. కలెక్టరేట్ Fully Developed HMDA Plot @ 4999/- & శ్రీశైలం హైవే ఫేసింగ్ ఆమన్‌గల్, DTCP Plots@2999/-, Ph: 9849597939.
NT-195445

HAPPY NEW YEAR 2018
ప్రపంచస్థాయి దివ్యక్షేత్రముగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట మరియు పర్యాటక కేంద్రముగా రూపుదిద్దుకుంటున్న భువనగిరి ఖిల్లా దగ్గర HMDA & DTCP & YTDA Approved ప్లాట్లు BANK LOAN సౌకర్యంతో కలవు.
Subhakara PROPERTIES INDIA PVT. LTD.
MEENESH GOUD
డైరెక్టర్
9010708466

★ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ|| 4,80,000/-కే DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో ప్లాట్లు కలవు. లోన్ : Ph: 8340806578.
NT-195445

★సెక్స్ సమస్యా? వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! అయినచో మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కు ప్రత్యేక చికిత్స కలదు. Ph: 8977589988.
NT-195445

★స్వయం ఉపాధి శిక్షణ : మన ఊరు, మన వస్తువులు, అన్ని రకాల చేతి పనులు నేర్పబడును. మీ ఇంటి వద్దకే పని ఇవ్వబడును. సంప్ర-Hyd-8074094100.
NT-195153

★ఏజెంట్స్ కావలెను: తీర్థ యాత్రలకు వెళ్లడానికి ప్రయాణికులను సమకూర్చే ఏజెంట్లు/బ్రోకర్స్ కావలెను. సంప్ర- 7702108471/ 9440734701.
NT-195153

★పేపర్ ప్లేట్ మెషిన్స్ కొత్తవి అమ్మకమునకు కలవు. నెలకు 15 వేల నుండి 20 వేలు సంపాదించుకోవచ్చు. సంప్ర-9299457279/ 9849222839.
NT-195153

★Chartered Valuer : Jitender Associates wishes Happy New Year & Pongal to Our Customers, Friends & Well Wishers. We are panel Valuers-For Banks & H.F.L's. Cont: 9849297759.
NT-195153

★శ్రీశైలం హైవే ముచ్చర్ల ఫార్మా సిటీకి దగ్గర్లో గేటెడ్ కమ్యూనిటీలో 70% Bank Loanతో Plots కలవు. న్యూ ఇయర్ Offer 10% Discount కలదు. Ph: 9948446922.
NT-186362

★ అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. వ్యాపారం, విద్య, ఉద్యోగం, పెళ్లి, భార్యా భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959148144.
NT-186362

★ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కోయ పూజారి అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. కుటుంబం, లక్ష్మీ నిలకడ, భార్య భర్తల మధ్య అనుమానాలు, ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, అన్ని సమస్యలకు శక్తి పూజలు చేయబడును. సెల్ :9949243621.
NT-186362

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. లక్కీ నెంబర్ వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959896622.
NT-186362

APPROVED LAYOUT
hmda
L.P.No. : 01/LO/PLG/HMDA/2017
@ ADIBATLA - 6999/- Per Sq.yard
2 KM From ORR
and
DTCP Approved Layout
L.P.No. 5/2008/H
Near Green Industrial Zone
Regional Ring Road
100 Ft. Facing Road.
VIJAYAWADA HIGHWAY
80% Loan Facility Available
9100245785 7702313557

★శివ మ్యారేజ్ బ్యూరో అన్నికులాల వారికి పెళ్ళి సంబంధం కుదుర్చబడును. సెల్ నెం. Ph: 7799440079.
NT: 186362

★1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట, 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా, కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's PIPE CLEANER వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపులో లభించును, ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972.
NT-186362

★శ్రీ లక్ష్మీ బోర్ వెల్స్ $6^{1/2}$-2000 fts, 5''-900 fts, $4^{1/2}$-600fts, న్యూ లేటెస్ట్ హైపవరింగ్ డ్రిల్లింగ్, రిబోర్ ఫ్లషింగ్. ఫోన్: 7997830006/7997830007.
NT-186362

★మేడ్చల్ హైవే ఫేసింగ్ HMDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో Open Plots కలవు. సం|| 9959875653/ 8885444432.
NT-186362

WANTED

★ICICI, HDFC బ్యాంకింగ్ M/F స్టాఫ్ కావలెను. Q : 10th-PG, B.Tech, MBA, Age : 35 లోపు, All Areas, జీ|| 10-20K, 100% Job, స్పాట్ జాయినింగ్. Ph: 9703851389.
NT-195250

★Wanted District wise Commission Agents to promote Surgical Disposables and Diaper and hand rubs. Viva Medicals. Ph:8977561234.
NT-195119

PLOT FOR SALE

★వరంగల్ హైవే/ఫేసింగ్ చిన్నకందుకూరు వద్ద DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ''లక్కీనగర్''లో ప్లాట్లు అమ్మబడును. ఇండ్లు కట్టించబడును, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. సంప్ర: 9849851044/ 9951035995
NT-195109

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX VIJAYA LAKSHMI విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

కొనసాగుతున్న మిషన్ భగీరథ పనులు

కొత్తూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులు కొత్తూరు, నందిగామ మండలాల్లో వేగంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మండలంలోని ప్రతి గ్రామానికీ పైపు లైన్లను అనుసంధానం చేస్తున్నారు. ఓవర్‌హెడ్ నీటి ట్యాంకుల నిర్మాణ పనులు సైతం వేగాన్ని పుంజుకున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనుల్లో జాప్యంలేకుండా చూస్తున్నారు. జూన్ నాటికి ఇంటింటికీ తాగునీరు రానుండడంతో మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



కొత్తూరు మండలకేంద్రంలో తుదిదశకు చేరిన నీటి ట్యాంకు నిర్మాణ పనులు



ఆనాథలతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ మదార్‌సాహెబ్

ఆలేటి ఆశ్రమాన్ని సందర్శించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని లష్కర్‌గూడలో ఆలేటి వరల్డ్ ఆశ్రమాన్ని రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ మదార్‌సాహెబ్ ఆదివారం సందర్శించారు. ఆశ్రమంలో ఉన్న అనాథ బాల, బాలికల వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ నిర్వాహకుడు ఆలేటి ఆటం డాక్టర్ వృత్తి నుంచి సేవా కార్యక్రమాలకు ఎలా వచ్చారని ఆరా తీశారు. ఎవరూలేని అభాగ్యులను అక్కున చేర్చుకొని ఆటం చేస్తున్న సేవలను అభినందించారు. ఇలాంటి చక్కటి సేవా కార్యక్రమాలు చేసేందుకు మరిన్ని సంస్థలు ముందుకు రావాలన్నారు. ఆశ్రమానికి న్యాయ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, ఎల్‌బీనగర్ టీఆర్‌ఎస్ లీగల్ సెల్ చైర్మన్ నల్లబోలు సత్యనారాయణరెడ్డి, హైదరాబాద్ సీడబ్ల్యూసీ చైర్మన్ శ్యామల, లీగల్ వలంటరీ నల్లబోలు రజనీదేవి, ఆశ్రమ నిర్వాహకులు ఊడుగుల సమైఖ్యహరీశ్, ఆలేటి ఆనందరావు, అనాథ బాల, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

నేడు వయోవృద్ధులకు అసెస్మెంట్ క్యాంప్

హయత్‌నగర్: రాష్ట్రీయ వయోశ్రీ యోజన ద్వారా హయత్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వయోవృద్ధులకు అసెస్మెంట్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ గుండ్లపల్లి హరితధన్‌రాజ్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల గ్రామాల్లోని 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి అంగవైకల్య పరికారలు అందజేయబడుతాయని పేర్కొన్నారు. ఈ క్యాంపులో వృద్ధులకు కళ్ల జోళ్లు, డించర్స్, క్రూచెస్, వీల్ చైర్స్, వాకర్స్, ట్రిపోడ్, వాకింగ్ స్టిక్స్, చెవి యంత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. వృద్ధులు తమ ఆధార్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డులను తప్పని సరిగా తీసుకురావాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండల వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

పీఆర్టీయూ మంచాల మండల శాఖ నూతన సంవత్సర సంబురాలు



కేక్ కట్ చేస్తున్న పీఆర్టీయూ నాయకులు

మంచాల: పీఆర్టీయూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం మంచాల మండల శాఖ ఆధ్వర్యంలో 2018 సంవత్సరం సంబురాలు జరుపుకున్నారు. ఆదివారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు వర్కాల పరమేశ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. 2017కు వీడ్కోలు తెలుపుతూ.. 2018 సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గోవర్ధన్, వెంకట్‌రెడ్డి, కార్యదర్శి ఎండీ జమీర్, జంగయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

యాచారం: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎస్‌ఎఫ్‌ఐ 84వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి ఆలంపల్లి జంగయ్య ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించడంతోపాటు స్వాతంత్రోద్యమంలో అసువులు బాసిన భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ నిరంతరం పోరాడుతుందన్నారు. విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూళ్లు చేస్తూ తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై ప్రభుత్వం వేటువేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాచుపల్లిలో కబడ్డీ అకాడమీ ప్రారంభం



కబడ్డీ అకాడమీని ప్రారంభిస్తున్న జనార్ధన్‌సింగ్‌గెహాట్, శాట్స్ చైర్మన్ వేంకటేశ్వర్‌రెడ్డి, కాసాని జ్ఞానేశ్వర్ తదితరులు

దుండిగల్, (నమస్తేతెలంగాణ): కబడ్డీ అకాడామీ ఏర్పాటుతో తెలంగాణలో కబడ్డీ క్రీడకు పూర్వవైభవం వస్తుందని అంతర్జాతీయ కబడ్డీ ఫెడరేషన్ అధ్యక్షుడు జనార్ధన్‌సింగ్ గెహ్లాద్ అన్నారు. నగర శివారు బాచుపల్లి మండలం కేంద్రంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తన సోదరుడు కాసాని క్రిష్ణముదిరాజ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన జేఎస్‌గెహ్లాట్ కబడ్డీ అకా డమీని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనార్ధన్‌సింగ్ గెహ్లాద్, శాట్స్ చైర్మన్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ అధేనాతన వసతులతో ఏర్పాటు చేసిన ఈ అకాడమీతో నాణ్యమైన క్రీడాకారులు రావాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ మా ట్లాడుతూ తెలంగాణ కబడ్డీ క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో తయారు చేయాలనే సదుద్దేశ్యంతో ఈ అకాడమీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రధా నంగా మహిళ క్రీడాకారులను ప్రపంచస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ జాతీయ కబడ్డీ క్రీడాకారిణి మృదుల్‌బాదుర్య అకాడమీ అభివృద్ధికి రూ,10లక్షల విరాళం అందజేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పోటీలను నిర్వహించారు. కార్య క్రమంలో యువనాయకులు కాసాని వీరేశ్, మాజీ సర్పంచ్ కాసాని సుధాకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, వార్డుసభ్యులు వెంకటేశ్, దివాకర్, నేతలు చంద్రగిర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఆర్ఐటీలో ముగిసిన కార్పొరేట్ క్రికెట్‌లీగ్

దుండిగల్, (నమస్తేతెలంగాణ): తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తుందని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సము ద్రాల వేణుగోపాలాచారి అన్నారు. నగరశివారు దుండిగల్ గ్రామ పరిధిలోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటీ)కళాశాల ప్రాం గణంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న కార్పొరేటర్ క్రికెట్‌లీగ్ పోటీలు అదివారం ముగిసాయి. ఈ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజ రై విజతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో చదువుతో పాటు క్రీడ లకు అధికప్రాధాన్యత కల్పించడం సంతోషకరం అన్నారు. అదే విధంగా మర్రి లక్ష్మణ్‌రెడ్డి స్వతహాగా క్రీడాకారుడు కావడంతో కళాశాలలో అధునాతన క్రీడా మైదానం ఏర్పాటు చేయడంతో పాటు జిమ్, ఇండోర్‌స్టేడియం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులను చదువుతో పాటు క్రీడారం గంలో ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు కళాశాల యాజామాన్యం చూపిస్తున్న చొర వ ప్రశంసనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మ న్‌రెడ్డి,కార్యదర్శి మర్రి రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపల్ డా.శ్రీనివాసరావు, డా. వెంక టేశ్వరరెడ్డి, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న వేణుగోపాలాచారి తదితరులు

పట్టుదలతో కృషి చేస్తే విజయం ఖాయం



విజేతలకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేస్తున్న డీఎస్‌డీఓ వేంకటేశ్వర్లు

ఆర్కేపురం: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ 2107-2018 నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి రంగా రెడ్డి జిల్లా డీఎస్‌డీఓ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ క్రీడల్లో రాణించాలంటే విద్యార్థి దశ నుంచే పునాదిపడాలని, అప్పుడే వారు ఆటల్లో ఆనుకున్న మేర ప్రతిభ కనబరుస్తారని చెప్పారు. మాన సిక ఉల్లాసం, శారీరక దృఢత్వానికి క్రీడలు తోడ్పడంతో పాటు నలుగురిలో గుర్తింపు లభిస్తుందని చెప్పారు. తమ స్టేడియంలో విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిం చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గోపి, ఎం.ఎన్. జయ కుమార్, కోచ్ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోటీలో విజేతలు

అండర్ 10, 600 మీటర్స్ బాలుల విభాగంలో మెడల్ విన్నర్స్ కె.అఖిల్‌సాయి, ఎస్.వరుణ్, ఎస్.వినిల్, అండర్ 14, 100మీటర్స్ బాలుల విభాగంలో విన్నర్స్ ఇ. నితిన్, ఎం.హర్షవర్ధన్, బి.యోగేశ్వర్‌రెడ్డి, అండర్ 14, 200మీటర్స్ బాలుల విభాగంలో నితిన్, హర్షవర్ధన్, యోగేష్, అండర్ 14, 400మీటర్స్ బాలుల వి భాగంలో డి.వేణు, బి.నిఖిల్, బి.శ్రీనివాస్, అండర్ 14, 100మీటర్స్ బాలి కల విభాగంలో విన్నర్స్ ఎస్.మమత, బి.శ్రీయ, వై.ఇందుప్రియ, అండర్ 14, 800 మీటర్స్ బాలుల విభాగంలో వేణు, కె.సంతోష్, బి.నిఖిల్‌లు గెలుపొందారు.





కొండాపూర్ : మాదాపూర్‌లోని శిల్పారామంలో సాగుతున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళా డిసెంబర్ 31 చివరి రోజు కావడంతో సందర్శకులు పోటెత్తారు. సందర్శకులను ఆకట్టుకునేందుకు ఆంఫీథియేటర్‌లో ఏర్పాటు చేసిన సాం స్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎస్‌పీ సిం గ్‌కు శిల్పారామం ప్రత్యేక అధికారి కిషన్‌రావు జ్ఞాపికను అందచేశారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు ఉత్సాహంగా ఉంటారు. మంచి ఆహారం, మి త్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు. ఆరోగ్యం బాగుంటుంది. అయి తే గర్వానికి, అహంకారానికి తావివ్వకండి. అత్యుత్సాహానికి పోయి చేసే పనుల వల్ల ఇబ్బందిపడే అవకాశముంటుంది. వదం తులను, చెప్పుడు మాటలను పట్టించుకోకండి.

వృషభం : కొత్త పనులు ప్రారంభించడానికి, వాయిదా పడుతు న్న పనులు పూర్తి చేయడానికి అనుకూలంగా ఉంటుంది. చేప ట్టిన పనులు పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగ విషయంలో పదో న్నతికి సంబంధించిన ప్రయత్నంకొలిక్కి వస్తుంది. ఆర్థికంగా సా మాన్యంగా ఉంటుంది. అనవసర వివాదాలు ఏర్పడవచ్చు

మిథునం : ఈ రోజు ఆర్థిక వ్యవహారాల్లో, గృహ మరియు భూ సంబంధ లావాదేవీల్లో కొంత జాగ్రత్త అవసరం. తొందరపడి పెట్టే పెట్టుబడుల కారణంగా డబ్బు నష్టపోయే అవకాశముంటుంది. అలాగే మీ శత్రువుల విషయంలో కూడా కొంత జాగ్రత్త అవసరం.

కర్కాటకం : ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. చేతు లు, చెవులు మరియు తలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలతో బాధపడే అవకాశముంటుంది. చేపట్టిన ప్రయాణాలు మధ్యలో ఆప వలసి రావడం, ఏదైనా అడ్డంకి ఎదురవడం కానీ జరగవచ్చు.

సింహం : ఈ రోజు మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. ఆందో ళనలు తగ్గుతాయి. మీ పిల్లలతో, కుటుంబ సభ్యులతో ఆనం దంగా గడుపుతారు. మీ జీవితభాగస్వామి కోసం లేదా కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

. **కన్య :** ఉల్లాసంగా గడుపుతారు. ఆరోగ్యం కుదుట పడుతుంది. గృహసంబంధ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు. మీ తల్లిగారి తరపు బంధువులను కలుసుకోవడం జరుగుతుంది. గృహానికి సంబంధించి కొనుగోలు వ్యవహారాలులు కొలిక్కి వస్తాయి

తుల : ఈ రోజు ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవ సరం. మానసికంగా కొంత ఆందోళనగా ఉంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. దూర ప్రయాణం, ఉద్యో గంలో మార్పుకానీ ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవ సరం. వ్యాపార లావాదేవీలకు అనుకూల దినం కాదు.

వృశ్చికం : ఈ రోజు పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటి కి సంబంధించిన విషయాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వాహన కొనుగోలు లేదా భూ సంబంధ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థికంగా కొంత సామాన్యంగా ఉంటుంది. మానసిక ఆందోళనకు, ఆవేశానికి గురికాకండి

వృశ్చికం : ఈ రోజు పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటి కి సంబంధించిన విషయాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వాహన కొనుగోలు లేదా భూ సంబంధ వ్యవహారాలు ఒక కొలి క్కి వస్తాయి. ఆర్థికంగా కొంత సామాన్యంగా ఉంటుంది. మాన సిక ఆందోళనకు, ఆవేశానికి గురికాకండి. పెట్టుబడులకు సామా న్య దినం. చర్చలకు, కమ్యునికేషన్‌కు అనుకూల దినం.

మకరం : మానసికంగా అశాంతిగా ఉంటారు. పని చేయడా నికి బద్ధకిస్తారు. అలాగే ముఖ్యమైన పనులు వాయిదా వేసే అవ కాశముంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. అలాగే బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముం టుంది. ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

కుంభం : ఆర్థికంగా ఈ రోజు అనుకూలిస్తుంది. మొండి బకాయి లువసూలవుతాయి. ఆర్థికాభివృద్ధిలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చెసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. పెట్టుబడులకు అనుకూల దినం కాదు. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు.

మీనం : ఈ రోజు కొంత బద్ధకంగా ఉంటుంది. ఏ పని అయినా వాయిదా వేయడం చేస్తారు. మీ సహోద్యోగుల కారణంగా కొంత అసూయకు, ఆవేశానికి లోనవుతారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది. ఖర్చుల విషయంలో ఆచి, తూచి అడుగేయం డి. గొప్పలకు వెళ్లి డబ్బులు ఎక్కువగా ఖర్చు చేసుకోకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

కస్తూర్బాల్లో కొత్త మెనూ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ : కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో చదువుకుంటున్న బాలికలకు మరింత రుచికరమైన భోజనం అందనుంది. జిల్లాలో 27 మండలాలకుగాను 20 మండలాల్లో 20 కేజీబీవీ పాఠశాలలు ఉండగా, 3,760 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. జనవరి 1 నుంచి కొత్త మెనూ ప్రకారం భోజనం అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మెనూ మార్పుతో వీరందరికీ మరింత ప్రయోజనం చేకూరనుంది. ఇందుకోసం జిల్లా విద్యాశాఖ, మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారులు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టారు. కాగా, తాజాగా ప్రభుత్వ నిర్ణయంతో కేజీబీవీలతోపాటు జిల్లాలోని 6 మోడల్ స్కూల్ హాస్టళ్లు, రెండు రెసిడెన్షియల్ స్కూల్ హాస్టళ్ల విద్యార్థులకు కూడా కొత్త మెనూ అమల్లోకి రానుంది. దీంతో మెరుగైన పౌష్టికాహారం అందనుండడంతో ఇక్కడ విద్యనభ్యసిస్తున్న పేదవర్గాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగనుంది.



బాలికల ఎదుగుదల కోసమే పౌష్టికాహారం

పేద, బడుగువర్గాల కుటుంబాల ఆడపిల్లలకు విద్యాబుద్ధులు అందిస్తున్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఇప్పటికే మంచి పేరుపొందాయి. బాలికల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఈ పాఠశాలలు లక్ష్యసాధనలో ముందంజలో దూసుకుపోతున్నాయి. నాణ్యమైన విద్యనందిస్తూ సత్ఫలితాలను సాధిస్తున్న కేజీబీవీల్లో మెరుగైన వసతులను ప్రభుత్వం కల్పిస్తున్నది. పాఠశాలల బలోపేతానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే విద్యార్థినులకు మరింత మెరుగైన పౌష్టికాహారాన్ని అందించనుంది. విద్యార్థినుల్లో సరైన శారీరక, మానసిక ఎదుగుదల లేకపోవడానికి, రక్తహీనత సమస్యలకు పౌష్టికాహార లోపమే కారణమని తేలింది. దీంతో వారి నుంచి ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడమే కాకుండా తరచూ వారు అనారోగ్యం పాలవుతున్నారు. బాలికల సంపూర్ణ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కేజీబీవీ మెనూ మార్పుకు చర్యలు తీసుకున్నది. ప్రతిరోజూ భోజనంలో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ అందేలా మాంసం, చికెన్, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పాలు, టీ, బిస్కెట్ వంటి స్నాక్స్ ఉండేలా కొత్త మెనూను అమల్లోకి తెచ్చింది. మారిన మెనూ ప్రకారం ఇకనుంచి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో ప్రతీ విద్యార్థినిపై రోజుకు రూ.33.33పైసలు ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

కేజీబీవీలకు మహర్దశ

కొత్త మెనూ అమలైతే వచ్చే విద్యాసంవత్సరం నుంచి కస్తూర్బా గాంధీ విద్యాలయాలకు మహర్దశ పట్టనుంది. దీంతో వాటిల్లో విద్యనభ్యసించడానికి అన్నివర్గాల విద్యార్థినులు ముందుకు వచ్చే అవకాశముంది. ప్రస్తుతం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో చదివే బాలికలు మొత్తం బడుగు, బలహీన వర్గాలవారే. ఆర్థిక స్థోమత లేని వారికి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు వరంగా మారనున్నాయి. నాణ్యమైన విద్యతోపాటు మంచి పౌష్టికాహారం అందనుండడంతో కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో సీటు కోసం రానున్న కాలంలో డిమాండ్ ఏర్పడే అవకాశముంది. ప్రస్తుతం జిల్లాలో పాత 18 కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలల్లో ఒక్కో దాంట్లో 200 మంది విద్యార్థినులు అభ్యసిస్తున్నారు. కడ్తాల్, కొందుర్గులో కొత్తగా ఏర్పాటుచేసిన కేజీబీవీల్లో 80 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఒక్కో విద్యాలయంలో 200 మందికి పైగా బాలికలు అడ్మిషన్ పొందే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు.

గతంలో మెనూ..

కేజీబీవీలో గతంలో వారానికి ఒకసారి (ఆదివారం) చికెన్, వారంలో ఐదు సార్లు గుడ్డు, ప్రతి రోజూ ఉదయం పాలు, బూస్ట్‌తో పాటు పులిహోర, చపాతి, పూరి (ఏదైనా ఒకరకం), అల్పాహారం, మధ్యాహ్నం కూరగాయలకూర, పప్పు, సాంబార్, పెరుగు, సాయంత్రం పండ్లు లేదా టీ, బిస్కెట్ వంటి స్నాక్స్, రాత్రి కూరగాయలతో వండిన కూర, అన్నం పెరుగు అందిస్తున్నారు.

కొత్త మెనూ జాబితా..

- వారానికి నాలుగు రోజులు కోడి గుడ్డు,
- ఆరు రోజులు పండ్లు
- ఒకటో, మూడో, ఐదో ఆదివారం చికెన్
- రెండో, నాలుగో ఆదివారం మటన్
- ప్రతి రోజూ నెయ్యి
- సాయంత్రం లేదా రాత్రి భోజన సమయంలో స్నాక్స్
- ప్రతి రోజూ పాలు
- వారంలో నాలుగైదు రకాల ఆకుకూరలు, 8రకాల కూరగాయలతో కూరలు
- ప్రతి శనివారం స్వీట్

ముగిసిన ధ్యాన మహోత్సవాలు



మాట్లాడుతున్న మాజీ ఎంపీ మంద జగన్నాథం



కడ్తాల్ : మండల కేంద్రం సమీపంలోని మహేశ్వర మహా పిరమిడ్‌లో 14రోజులుగా నిర్వహించిన ధ్యాన మహాచక్రాలు-8 మహోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఉదయం 5నుంచి 8గంటల వరకు పత్రీజీ వేణుగానం, సంజయ్‌కింగ్ సితారాలతో ప్రాతఃకాల ధ్యానంలో నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీలు మందా జగన్నాథం, మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొన్ని ధ్యానం చేశారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ కడ్తాల్‌లో మహా పిరమిడ్‌ను నిర్మించి ప్రజలకు ధ్యాన బోధన చేయడం అభినందనీయమన్నారు. ధ్యానంతో రోగాలు దరిచేరవని, నిత్యం ధ్యానం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మల్లు రవి మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవనంలో ప్రతిఒక్కరూ యోగా, ధ్యానం చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ధ్యానంతో మానసిక ఏకాగ్రత పెంపొందుతుందని, ప్రతిఒక్కరూ నిత్యం ధ్యానం చేయాలని సూచించారు. అనంతరం పిరమిడ్ వేదికపై నాయకులను, ట్రస్ట్ సభ్యులను, వలంటీర్లను పత్రీజీ సన్మానించారు. శనివారం అర్ధరాత్రి వరకు కొనసాగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కళాకారులు నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు హనుమంతురాజు, సాంబశివరావు, ప్రేమయ్య, రాంబాబు, సురేశ్‌బాబు, సాంబశివరావు, నందప్రసాద్, నిర్మల, మాధవి, రవిశాస్త్రి, రాఘవరావు, రవికుమార్, దామోదర్ రెడ్డి, ధ్యానులు, కళాకారులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

రూ.40 వేల కోట్లతో సంక్షేమ పథకాలు

- నేటి నుంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్
- రెడ్ల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి : మంత్రి లక్ష్మారెడ్డి



రెడ్డి సేవా సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి, ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, రెడ్డి సేవా సమితి సభ్యులు

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ : పేదల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.40 వేల కోట్లతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి అన్నారు. షాద్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన రెడ్డి సేవా సమితి భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదల అభివృద్ధే లక్ష్యంగా పాలన కొనసాగుతున్నదన్నారు. వ్యవసాయానికి నేటి నుంచి 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి ఎకరాకు రూ.4వేల నగదును పెట్టుబడి సాయంగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. కులాల ప్రాతిపదికన కాకుండా పేదల ఆధారంగా రిజర్వేషన్లు ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. రెడ్డి కులస్తుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని రెడ్లు వ్యవసాయంపై ఆసక్తి చూపాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రెడ్డి సేవా సమితి సభ్యులు పేదలకు అండగా నిలువాలని, సామాజిక సేవలో ముందుండాలని సూచించారు. షాద్‌నగర్ రెడ్డి సేవా సమితి అభివృద్ధికి రూ.5లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. మహబూబ్‌నగర్ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కులస్తులు రాజా బహదూర్ వెంకట్‌రాంరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన రెడ్ల సంక్షేమం కోసం వసతి గృహాలను ఏర్పాటు చేశారని, అందులో ఉండి చదువుకున్న అనేక మంది నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. రెడ్డి సేవా సమితి అభివృద్ధికి తనవంతుగా రూ.5 లక్షల విరాళం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రెడ్డి సేవా సమితి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే సి.ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మార్కెట్ కమిటీ చైర్మన్ లింగారం యాదమ్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.జగన్మోహన్‌రెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్లపల్లి శంకర్, కౌన్సిలర్ రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, రెడ్డి సేవా సమితి సభ్యులు తిరుపతిరెడ్డి, నర్సింహారెడ్డి, రఘుమారెడ్డి, చెన్నారెడ్డి, మాణిక్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పెంటారెడ్డి, మంజులారెడ్డి, వసంతరెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కాశీనాథ్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరో 20 ఏండ్లు టీఆర్‌ఎస్‌దే అధికారం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి
- టీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరిన కాగజ్‌ఘాట్ గ్రామస్తులు

మంచాల : ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధితో రాష్ట్రంలో మరో 20 ఏండ్లు టీఆర్‌ఎస్‌దే అధికారమని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆగాపల్లి అనుబంధ గ్రామమైన కాగజ్‌ఘాట్ గ్రామానికి చెందిన సీపీఎం, టీడీపీ కార్యకర్తలు పలువురు ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో టీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే టీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గతంలో ఏ ప్రభుత్వాలూ చేయలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ మూడున్నరేండ్లలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో టీఆర్‌ఎస్ బలమైన శక్తిగా అవతరించిందని, మండలంలోని 17 గ్రామపంచాయతీల్లో ఇతర పార్టీలకు కార్యకర్తలు కరువయ్యారని అన్నారు. పార్టీ అభివృద్ధికి పాటుపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. టీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో బి.పరమేశ్, కందుకూరి భాస్కర్, పంది భిక్షపతి, పూజారి చింటు, శివ, జంగయ్య, బాష తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఏర్పుల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి మార సురేశ్, పీఏసీఎస్ చైర్మన్ మొద్దు సికిందర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంబుల కిషన్‌రెడ్డి, నాయకులు పుల్లారెడ్డి, శ్రీశైలం, రఘుపతి, వెంకటేష్, జంగారెడ్డి, జంగయ్య, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.